ప్రజాశక్తి

బుధవారం 8 మే 2024   12 పేజీలు

ప్రకాశం   బాపట్ల





ఉద్యోగులను
ప్రలోభపెడితే కఠినచర్యలు

- ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్
- ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పోలింగ్ విధులలో ఉన్న ఉద్యోగులను ప్రలోభ పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ హెచ్చరించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను పార్టీలకు అనుకూలంగా వేయటానికి యుపిఐ ద్వారా పలువురు ఉద్యోగుల ఖాతాలలో నగదు బదిలీ చేసిన దర్శి మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్‌పి తెలియజేశారు. దర్శి ఫ్లయింగ్ స్క్వాడ్-1 ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్శి మండలం వెలిగండ్ల గ్రామానికి చెందిన పాణ్యం గోవిందయ్య అదే మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన వెన్నపూస పేరిరెడ్డిపై రెండు కేసులు నమోదు చేశామన్నారు. గుత్తా నారాయణ అనే వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగుల ఫోన్ నెంబర్లు సేకరించి గోవిందయ్యకు ఇచ్చి యుపిఐ ద్వారా నలుగురికి రూ.5000 చొప్పున రూ.20 వేలు బదిలీ చేశారన్నారు. అలాగే ఓ పార్టీకి చెందిన చిన్నపురెడ్డి కష్ణారెడ్డి అనే వ్యక్తి పేరిరెడ్డికి యుపిఐ ద్వారా రూ.55,000 బదిలీ చేయగా అతను ఆరుగురికి రూ.5000 చొప్పున నగదును బదిలీ చేశారన్నారు. వీరిలో 8 మంది టీచర్లు, ఇద్దరు పోలీసులు, ఒక ఏఎన్ఎం, ఒక వాలంటీర్, ఒక పార్టీకి చెందిన ఇద్దరు వ్యక్తులు ఉన్నారన్నారు. యుపిఐ లావాదేవీల ద్వారా బ్యాంక్ అకౌంట్లను చెక్ చేయగా నగదు బదిలీ అయినట్లు తేలిందన్నారు. పోలింగ్ ప్రక్రియలో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగులకు డబ్బులు వేయటం, ఉద్యోగులు డబ్బులు తీసుకోవడం ఐపిసి సెక్షన్ 171 ఈ, హెచ్ ప్రకారం చట్టరీత్యా నేరమన్నారు. ఈ కేసుల్లో మరింత లోతుగా సమగ్ర దర్యాప్తు చేపట్టి ఎవరైనా ఉద్యోగుల ప్రమేయం ఉంటే వారిపై చట్టరీత్యా చర్యలు శాఖపరమైన చర్యలు తీసుకోవటానికి సంబంధిత శాఖలకు నివేదికలు పంపిస్తామన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు..

రాజకీయ పార్టీలు కట్టుబడి ఉండాలి..

పీపుల్స్ మేనిఫెస్టో విడుదల

ఇటు ప్రచారం..అటు ప్రలోభం.!

- ఓటు రేటు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు.!
- అన్ని నియోజకవర్గాల్లోనూ మొదలైన పంపిణీలు
- ఓటర్లకు అవగాహన కార్యక్రమాలన్నీ కండితుడుపేనా.?



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నికల పర్వం తుదిదశకు చేరుతోంది. ఈ నాలుగు రోజులే ప్రధాన పార్టీలకు కీలకంగా కనిపిస్తున్నాయి. అన్ని అస్త్రాలూ ప్రయోగిస్తున్నారు. ఒకవైపు ప్రచారాలు ఉధృతంగా సాగుతున్నాయి. రాష్ట్ర నేతలు వచ్చిపోతున్నారు. ప్రచారం హోరెత్తుతోంది. గ్రామాల్లో అభ్యర్థులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రలోభాలు నడుస్తున్నాయి. చేరికలు కొనసాగుతున్నాయి. బలాలను పెంచుకునేందుకు అన్ని వైపులా మోహరించారు. ఈ నెల11న ప్రచారం కూడా ముగియనుంది. అయితే మరోవైపు పచ్చనోట్ల పంపిణీలు మొదలయ్యాయి. ఒంగోలులో రెండు రోజుల నుంచే పంపిణీలు చేపట్టారు. ఒకరు ఓటుకు రూ.3 వేలు ఇవ్వగా మరొకరు రూ.2 వేలు ఇస్తున్నారు. గెలుపు కోసం పచ్చనోట్లే కీలకంగా భావిస్తున్నారు. ఇతర నియోజకవర్గాల్లోనూ పంపిణీలు మొదలవుతున్నాయి. రెండ్రోజుల క్రితమే వృద్ధులకు ఇచ్చేశారు. పోస్టల్ బ్యాలెట్లను కొనేశారు. వీటికి కూడా రూ.3 వేల నుంచి రూ.5 వేలు ఇచ్చారు. ఉద్యోగులు కూడా తామేమీ తీసిపోమన్నట్లుగానే తమ ఓటును అమ్మేసుకున్నారు. సామాన్యులకు ఆదర్శంగా నిలవాల్సిన ఉద్యోగులే మొదట దారితప్పారు. ఇప్పుడు పేదలను అనే పరిస్థితి లేదు. ప్రతి అభ్యర్థీ కనీసం రెండు లక్షల ఓట్లకు రూ.2 వేలు చొప్పున ఇస్తున్నారు. పశ్చిమాన కొంత తగ్గించి ఇచ్చే యోచన చేస్తున్నారు. గెలుపు నువ్వానేనా అన్నట్లుగా ఉన్నచోట్ల తప్పడం లేదు. డబ్బుపైనే ఆధారపడ్డారు. గట్టి పోటీ ఉందన్న చోటల్లా డబ్బులను వీలైంత మేరకు ఎక్కువగా ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఓటర్ల నిర్ణయం ఎలా ఉంటుందనేదే చూడాలి. ప్రతి నియోజకవర్గంలో ఇప్పుడు ఓటర్లకు ఇరువురు అభ్యర్థులూ కలిపి రూ.80 కోట్ల నుంచి రూ 100 కోట్లు వరకూ పంచుతున్నారు. ప్రతి అభ్యర్థీ ఓటుకు ఇచ్చే దాన్ని బట్టి రూ.20 నుంచి రూ.40 కోట్లు పెడుతున్నారు. ఇతర ఖర్చులు ఇప్పటి వరకూ భారీగానే పెట్టారు. ఇలా జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కలిపి ఓటర్లకు ఈ నాలుగు రోజుల్లో ఎన్ని కోట్లు ఇస్తున్నారనేది చెప్పాల్సిన అవసరం లేదు. ఈ డబ్బుంతా ఇప్పటివరకూ ఎక్కడుందన్నదే ప్రశ్న. ప్రజల డబ్బును ఏదో రూపంలో లాగేసుకున్న రాజకీయపార్టీల నేతలు ఇప్పుడు ఈ రూపంలో తిరిగి వారికి ఇస్తున్నారు. ఇదే ఆందోళన కలిగిస్తోంది. ఓటర్లు విజ్ఞతతో ఆలోచిస్తే అభ్యర్థులు ఇలా డబ్బులు పంచుతారా? అనేదీ ఆలోచించాలి. నిజాయితీగా ప్రజల కోసం పనిచేసే వామపక్షాలు, ఇండియా వేదికలో ఉన్న కాంగ్రెసు తదితర పార్టీలు ఇప్పుడు ఈ స్థాయిలో ఖర్చుపెట్టే పరిస్థితిలో లేవు. నవరత్నాలతో రాష్ట్రం వెలిగిపోతుందని, మళ్లీ అధికారం తమదేనంటోన్న వైసిపి అభ్యర్థులు భారీగా డబ్బు పంపిణీ చేస్తున్నారు. గెలుపుపై నమ్మకం లేకనా? అనేదీ ఆలోచించాలి. ప్రతిపక్షంలో ఉంటూ పోరాటాలతో ప్రజలను తమవైపు తిప్పుకొని నడవాల్సిన పార్టీ అభ్యర్థులు కూడా డబ్బులను పంచుతున్నారు. డబ్బులు ఇవ్వకపోతే గెలవడం సాధ్యం కాదని ▶ 2లో



మార్కాపురంలో భారీవర్షం

భారీ వర్షం

జిల్లావ్యాప్తంగా మంగళవారం రాత్రి ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో భారీవర్షం కురిసింది. ఈదురుగాలుల ధాటికి పలు చోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. రోడ్లపై చెట్లు విరిగిపడటంతో పలుచోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

'కూటమి' గెలుపునకు కృషి చేయాలి

- పలు కుటుంబాలు టిడిపిలో చేరిక
- స్వాగతం పలికిన మాగుంట, దామచర్ల



టిడిపిలో చేరిన వారితో ఎంపీ అభ్యర్థి మాగుంట, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రానున్న సార్వత్రిక ఎన్నికలలో కొత్త-పాత కలయికలో నాయకులు, కార్యకర్తలు కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని టిడిపి ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు కోరారు. ఒంగోలు నగరంలోని 16వ డివిజన్ నందు డివిజన్ కు చెందిన వైసిపి నాయకులు ఉంగరాల మురళి, అనుచరులు, కుటుంబ సభ్యులు 100 మంది వైసిపిని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి-బిజెపి-జనసేన పార్టీ కూటమి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు పార్టీలో చేరిన వారికి కండువాలను కప్పి స్వాగతం పలికారు. బికె ఎన్‌క్లేవ్‌లోని దామచర్ల జనార్ధనరావు నివాసంలో 45వ డివిజన్‌కి చెందిన వైసిపి మహిళలు 35 మంది తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి దామచర్ల జనార్ధనరావు కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు ▶ 2లో

ఎన్నికల కోసం
పటిష్టంగా ముందస్తు ఏర్పాట్లు

- ఈవిఎంల కేటాయింపు ప్రక్రియ పూర్తి
- 14.46 లక్షల ఓటర్ స్లిప్పుల పంపిణీ
- జిల్లా ఎన్నికల అధికారి దినేష్‌కుమార్ వెల్లడి



మాట్లాడుతున్న దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఈ నెల 13న జరగనున్న పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూము లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్, జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దినేష్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ నెల 13న జరగనున్న పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు తెలిపారు. మంగళవారంతో ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని 8 నియోజకవర్గాలకు సంబంధించి ఈవిఎం కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశామన్నారు. జిల్లాలో 80 శాతం మేరకు ఓటరు స్లిప్ లను పంపిణీ చేశామని, జిల్లాలో మొత్తం 18,22,470 మంది ఓటర్లు వుండగా 14,46,495 మందికి ఓటరు స్లిప్ లను పంపిణీ జరిగిందన్నారు. ఓటర్ స్లిప్ పంపిణీ ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో ఈ నెల 4 వ తేదీ నుండి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. జిల్లాలోని 8 నియోజకవర్గాల పరిధిలో హెూమ ఓటింగ్ తో కలుపుకొని మొత్తం 22,132 పోస్టల్ బ్యాలెట్స్‌లో ఈ నెల 6వ తేదీ నాటికి 16,215 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో 08592 288599 టెలిఫోన్ నెంబర్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు, సందేహాలను తెలుసుకోవటానికి ఈ నెంబర్‌కు ఫోన్ ▶ 2లో

'కూటమి' గెలుపునకు కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

షేక్ రియాజ్, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యానం చిన్నయోగయ్య యాదవ్, బొద్దులూరి ఆంజనేయులు, టిడిపి నాయకులు తాతా ప్రసాద్, దమ్మాలపాటి రమేష్, అయినాబత్తిన ఘనశ్యామ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా నిలబెడతా..

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఒంగోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి నెంబర్ వన్ స్థానంలో నిలబెడతానని టిడిపి-బిజెపి-జనసేన పార్టీ కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దనరావు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం కొత్తపట్నం మండలం ఆలూరు, గాదెపాలెం బీరంగుంట గ్రామాలలో నిర్వహించిన రోడ్డు షోకు విశేష స్పందన లభించింది. కొత్తపట్నం మండల నాయకులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దనరావు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి ఒంగోలు నియోజకవర్గ కన్వీనర్ యానం చిన్న యోగయ్య యాదవ్, బొద్దులూరు ఆంజనేయులు, టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, జనసేన పార్టీ నగర అధ్యక్షులు మలగా రమేష్, చిట్టెం ప్రసాద్ పాల్గొన్నారు

ఇంటింటి ప్రచారం

రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి-బిజెపి-జనసేన పార్టీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని మాగుంట, దామచర్ల కుటుంబ సభ్యులు ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు నగరంలోని 18, 26, 27 డివిజన్ లలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ద్వారానే సాధ్యమన్నారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరదలు శశికళ, సహనారెడ్డి, వాణి, చెల్లెళ్లు హితారెడ్డి, సురేఖ, సుధ, అర్చన, మేనకోడళ్ళు ప్రణతి, కీర్తి, చిన్నమ్మ మైథిలి, మనవరాలు జాహ్నవి పాల్గొన్నారు. అదేవిధంగా దామచర్ల జనార్ధనరావు అక్క మాధవి, కుమార్తె అనిషా లక్ష్మి, మరదలు డాక్టర్ హిమ బిందు, కోడలు హారిక, కుటుంబ సభ్యులు, ఆత్మకూరి బ్రహ్మయ్య, సాయిరామ్ తెలుగుదేశం, జనసేన, బిజెపి డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇటు ప్రచారం..అటు ప్రలోభం.!

(మొదటిపేజీ తరువాయి)

ఇరు పార్టీలూ భావిస్తున్నాయి. అందుకే ఓటును నోటుతోనే కొంటున్నారు. ఇక ఒక వైపు అభ్యర్థులు ప్రచారాన్ని తీవ్రతరం చేశారు. మరో వైపు పంపిణీలను గుట్టుగా నడుపుతున్నారు. ఇతర నియోజకవర్గాల నుంచి పంపిణీల కోసం బృందాలు వచ్చాయి. స్థానిక నేతలు జాబితాలు పట్టుకొని ఇంటింటికీ తీసుకొని పోతున్నారు. బయట నుంచి వచ్చిన కుర్రాళ్లు డబ్బులు పంచుతున్నారు. స్థానిక నేతలపై నమ్మకం లేకనే బయటనుంచి యువకులను తెప్పించారు. ఓటర్లకు చేర్చడమే కీలకంగా భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇక ఓటర్ల అవగాహన కార్యక్రమాలు అన్నీ కంటితుడుపుగానే మారాయి. కలెక్టర్, ఇతర అధికారులు చేపట్టిన ఓటర్ల అవగాహన కార్యక్రమాలు అన్నీ వృథాగా మారాయి. ఉద్యోగులే అమ్ముకున్నాక ఎవరిని చైతన్యం చేయాలన్నదే ఇప్పుడు అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది.

పొగాకు కిలో అత్యధిక ధర రూ.299

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి మంగళవారం నేలటూరు గ్రామ రైతులు వేలం కేంద్రానికి 964 పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వాటిలో 882 బేళ్ళు కొనుగోళ్లు జరిగాయి. వివిధ కారణాలతో 82 బేళ్లను తిరస్కరించారు. అత్యధిక ధర కిలో రూ.299 పలుకగా అత్యల్ప ధర రూ.205 పలికింది. సరాసరి కిలో ధర రూ.266.10 పలికింది. వేలంలో 19 కంపెనీలు పాల్గొన్నాయి. వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎం రవికాంత్ వేలాన్ని నిర్వహించారు.

పిడుగుపాటుతో యువకుడు మృతి

50 గొర్రెలు కూడా మృత్యువాత

ప్రజాశక్తి-సంతమాగులూరు

పిడుగుపాటుతో సంతమాగులూరుకు చెందిన యువకుడితో పాటు 50 గొర్రెలు మృతి చెందిన ఘటన పల్నాడు జిల్లాలో మంగళవారం జరిగింది. సంతమాగులూరు, యాదవుల కాలనీకి చెందిన జమ్ముల గోపి (35) గొర్రెలను మేత కోసం రెండు రోజుల క్రితం పల్నాడు జిల్లా, ముప్పాళ్ళ మండలం, కుందుర్తివారిపాలెం గ్రామానికి తీసుకెళ్లాడు. మంగళవారం గ్రామ సమీ పంలో పొలంలో గొర్రెలను మేపుతుండగా మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో పిడుగు పడటంతో గోపి అక్కడికక్కడే మృతి చెందాడు. 50 గొర్రెలు కూడా మతి చెందాయి. అక్కడి గ్రామస్తులు సంతమాగులూరులోని గోపి కుటుంబానికి సమాచారం అందజేశారు. గోపికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గోపి మృతితో సంతమాగులూరు యాదవ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సంక్షేమం కోసం వైసిపిని గెలిపించండి: మేరుగు

ప్రజాశక్తి-సంతనూతలపాడు



మాట్లాడుతున్న మేరుగు నాగార్జున

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు యథాతథంగా కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైసీపీ అభ్యర్థులను గెలిపించి జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మేరుగు నాగార్జున అన్నారు. మంగళవారం మండలంలోని మంగమూరు బొడ్డువారిపాలెం, గుమ్మళంపాడు, ఎనికపాడు, తక్కెళ్లపాడు, చిలకపాడు, మద్దులూరు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ మండల అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి, నాయకులు బొలినేని కృష్ణయ్య, అబ్బూరి శంకరరావు, షేక్ అల్లీసాహెబ్, అట్లూరి ప్రసాద్, తానిపర్తి వెంకటరెడ్డి, బొక్కిసం శివరామయ్య, షేక్ పాశ్వామియా, తలారి కోటయ్య, తలారి వెంకటరావు, ఎల్ నాగేశ్వరరావు, ఆలూరి వెంకటేశ్వర్లు, మైనం శైలజాఅమర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోసం పటిష్టంగా ముందస్తు ఏర్పాట్లు..

(మొదటిపేజీ తరువాయి)

చేయవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు రాజకీయ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు వివిధ దినపత్రికల్లో, సి విజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై సమగ్రంగా విచారణ చేసి వారి పై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 12న జిల్లాలోని ఆయా నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి సంబంధిత పోలింగ్ కేంద్రాలను పోలింగ్ పార్టీలను పంపుటకు అవసరమైన 486 వాహనాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రానికి పోలింగ్ ముందు రోజు 12వ తేదీ వెళుతుండటంతో ఆయా పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బందికి బస చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇప్పటివరకు సి విజిల్ ద్వారా 885 కేసులు రిపోర్ట్ కాగా, 746 కేసులపై చర్యలు తీసుకున్నామని, రిపోర్ట్ అయిన కేసుల్లో 97 శాతం కేసులు పరిష్కరించి 32 నిమిషాల్లో పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి 3.83 కోట్ల విలువ గల సరుకును సీజ్ చేశామని, ఎంసిసి ఉల్లంఘనలో 67 కేసులు బుక్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు వివిధ వర్గాల వారికి జిల్లా వ్యాప్తంగా 105 అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. మంగళవారం యువ సంకల్ప కార్యక్రమంలో ఒంగోలు నగరంలో యువతతో బైక్ ర్యాలీ నిర్వహించామన్నారు. ఓటర్లు నగదు, మద్యం పంపిణీ వంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

పటిష్ట బందోబస్తు ఏర్పాటు

- జిల్లా ఎస్‌గరుడ్ సుమిత్ సునీల్

జిల్లాలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియల భాగంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు జిల్లా ఎస్పి గరుడ్ సుమిత్ సునీల్ తెలిపారు. ఎలక్షన్ కమిషన్ వారి మార్గదర్శకాలు అనుగుణంగా కీలక పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు, కేంద్ర బలగాలతో అదన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లాలో కొత్త ప్రణాళిక ప్రకారం నాలుగంచెల బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా 263 రూట్ మొబైల్, 56 క్విక్ రెస్పాన్స్ టీములలో ఎస్సై స్థాయి అధికారి, 22 స్ట్రైకింగ్ ఫోర్స్ లో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు, 9 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లో డిఎస్పి స్థాయి అధికారులతో పని చేస్తాయని వీటితోపాటు కారణంగా సిఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్, తమిళనాడు పోలీస్ లు మరియు స్థానిక పోలీసులతో నుండి 20 మంది అసిస్టెంట్ కమాండెంట్ అధికారులతో క్విక్ రెస్పాన్స్ టీంగా అలాగే ఎఫ్ఎస్ టి, ఎస్ ఎస్ టి మరియు పోలీసులతో నిరంతర అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తారనారు. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా అక్రమ మద్యం, డబ్బు మరియు ప్రలోభపెట్టే వస్తువులు, ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లు సమాచారం తెలిస్తే సి-విజిల్ యాప్ ద్వారా, పోలీస్ డయల్ 112/100 లేదా 9121102266 వాట్సాప్ నెంబర్ ద్వారా సమాచారం అందించాలన్నారు. పోస్టల్ ఓటింగ్‌పై ప్రత్యేక నిఘా ఉందని, రాజకీయ పార్టీల ప్రలోభాలకు లోనై ఎవరైనా ఓటు వేసినట్లయితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో డిఆర్ఒ ఆర్.శ్రీలత, కమాండ్ కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి వర కుమార్, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

మార్కాపురంలో భారీ వర్షం

ప్రజాశక్తి-మార్కాపురం



మార్కాపురంలో కురుస్తున్న వర్షం

మార్కాపురం ప్రాంతంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. సుమారు గంటన్నర పాటు వర్షం ఆగలేదు. వర్షంతో పాటు ఈదురుగాలులు వీచాయి. ఉరుములు మెరుపులతో కూడిన శబ్దాలతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. పట్టణ శివారులో పిడుగు పడినట్లు సమాచారం. ఆ సమయంలో వచ్చిన విపరీతమైన శబ్దానికి తూర్పు వీధిలోని రాధాకృష్ణ థియేటర్లో స్క్రీన్ ఆగిపోయింది. దీంతో ప్రదర్శనలో ఉన్న రత్నం సినిమా కూడా నిలిచిపోయింది. కాలేజీ రోడ్డులో కాఫీ డే పాకలు కూలిపోయాయి. జవహర్ నగర్ కాలనీలో విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. ఆ సమయంలో విద్యుత్ నిలిచిపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది.

యర్రగొండపాలెం: యర్రగొండపాలెం ప్రాంతంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ప్రతి రోజూ 42 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రతతో తీవ్ర ఎండలు కాస్తున్నాయి. అయితే సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. చీకటి పడగానే 6:30 గంటల నుంచి భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో భారీగా గాలులు వీచాయి. విద్యుత్ ప్రసారం నిలిచిపోయింది. రేకుల షెడ్డులపై రేకులు లేచి అక్కడక్కడా దూరంగా పడ్డాయి. చెట్ల కొమ్మలు విరిగిపోయాయి. దీంతో చిమ్మ చీకట్లో యర్రగొండపాలెం ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కరెంట్ లేక ఇళ్లలో ఊపిరాడక చంటి పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. కురిసిన వర్షంతో ఎండలు ఇంకా అధికమవుతామని ప్రజలు పేర్కొంటున్నారు. వైద్యులు మాత్రం కురిసిన వర్షంతో వాంతులు, విరేచనాలు, జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. గిరిజన గూడేల్లో రెండు మూడు చోట్ల పిడుగులు పడినట్లు గిరిజనులు తెలిపారు.

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున, తిరిగి రాత్రి సమయంలో వర్షం కురవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వాతావరణం కొంతమేర చల్లబడుతుందని తెలిపారు. ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందన్నారు. ఈ వర్షంతో భూగర్భ జలమట్టం పెరిగే అవకాశం లేదని తెలిపారు.

ప్రజాశక్తి
బుధవారం 8 మే 2024

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-సిఎస్.పురం

సిఎస్.పురంలోని కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాలలో 4వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవాపథకం కార్యక్రమంలో భాగంగా 4వ రోజు మంగళవారం మండల పరిధిలోని శీలంవారిపల్లె గ్రామస్తులకు మజ్జిగ, కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇన్‌ఛార్జి డాక్టర్ ఎస్.జనార్ధన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూం పరిశీలన

ప్రజాశక్తి-దర్శి

స్థానిక మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమును ఎన్నికల పరిశీలకులు ఐపిఎస్ అధికారి హుస్సేబ్‌హర్ రెహమాన్ మంగళవారం పరిశీలించారు. దర్శి నియోజక ఎన్నికల రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావుతో కలిసి స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. అక్కడి ఏర్పాట్లను పరిశీలించి సంతప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి టి.అశోకవర్ధన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమం : బిఎన్

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

పేదల సంక్షేమం కోసమే నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చినట్లు టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్. విజయకుమార్ తెలిపారు. మండల పరిధిలోని చీర్వానుప్పలపాడు, మాచవరం, రాపర్ల, నిడమానూరు, తిమ్మసముద్రం తదితర గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ గత పాలకులు సంతనూతలపాడు నియోజక వర్గ అభివృద్ధి గురించి పట్టించుకోలేదని తెలిపారు. మేరుగ నాగార్జున వేమూరు నుంచి ఇక్కడకు వచ్చారని తెలిపారు. అక్కడ మంచిపనులు చేస్తే అక్కడనే టిక్కెట్ వచ్చేది కదా అని ఆయన ప్రశ్నించారు. 2009 నుంచి గెలిచినా ఓడినా తాను ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఎస్‌సి కాలనీల్లో, విద్యుత్, రోడ్ల సౌకర్యం తన హయాం చేపట్టినట్లు తెలిపారు. వైసిపి ఐళ్ల పాలనలో ఒక్క రోడ్డు కూడా నిర్మించలేదని తెలిపారు. టిడిపితోనే రాష్ట్రాభివద్ధి సాధ్యమని తెలిపారు. పరిశ్రమలు రావాలన్నా, యువత భవిష్యత్ బాగుపడాలని టిడిపితోనే సాధ్యమన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, టిడిపి బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి కష్ణప్రసాదును ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యామని బాల, తేళ్ళ



ప్రచారం నిర్వహిస్తున్న బిఎన్. విజయకుమార్

మనోజ్, గుమ్మడి సాయిబాబా, షేక్ ఖాజావలి, పొద శ్రీధర్ , మేడికొండ మురళీ, కనపర్తి చిన్న, గుమ్మడి విజయ్, బెల్లం సురేంద్ర, కిరణ్, మండే బాబూరావు, పీకా బైరేగి, బెల్లం నాగేశ్వరావు, భూపతి, మురళీ ధనుష్, నాగేశ్వరావు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో ప్రచారం...

టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్. విజయకుమార్, టిడిపి బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి కృష్ణప్రసాద్ గెలిపించాలని కోరుతూ జనసేన నాయకులు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎన్నిల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వడదెబ్బతో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-కొండపి



కొండయ్య (ఫైల్)

వడదెబ్బతో ఓ వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన కొండపి పంచాయతీ పరిధిలోని దాసిరెడ్డిపాలెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. దాసిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన నలమాల కొండయ్య(69) బేల్దారి పనిచేస్తుంటాడు. రోజు లాగే సోమవారం పనికి వెళ్లాడు. ఎండతీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇంటికి వచ్చాడు. అనంతరం స్థానిక గుడి వద్ద నున్న బల్లపై పడుకున్నాడు.కళ్లు తిరగడంతో బల్లమీద నుంచి కిందపడి పడిపోయాడు. గమనించి స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని కొండయ్యను స్థానిక ప్రయివేటు వైద్యశాలలో చేర్పించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.



టిడిపిలో చేరిన వారితో ఆనంద్ బాబు

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- వేమూరు

చుండూరు మండలం నడిగడ్డ పాలెం గ్రామానికి చెందిన 25 కుటుంబాల వారు మంగళవారం టిడిపిలో చేరారు. టిడిపి వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నక్కా ఆనందబాబు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల కాలంలో కొనసాగిన అరాచక పాలన దష్ట్యా ప్రజలు విసుకు చెంది ఉన్నారన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకొని అభివద్ధి సంక్షేమం కోసం ప్రజలంతా టిడిపి కూటమికి ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం : ఆర్‌ఒ

ప్రజాశక్తి- వేమూరు



ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు వేమూరి నియోజకవర్గంలో అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వసంతరాయుడు తెలిపారు. తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు తెలిపారు. తెలిపారు నియోజకవర్గంలో మొత్తం 1.97.458 లక్షల ఓటర్లు ఉన్నారన్నారు. అందులో పురుషులు 95,587, స్త్రీలు 1.18.580 మంది, 16 మంది ట్రాన్స్ జెండర్లు ఓటు హక్కు కలిగి ఉన్నట్లు తెలిపారు. 47 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటి వద్ద తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ సమయంలో వెబ్ కాస్టింగ్ మరియు వీడియో గ్రాఫర్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. మొత్తం 233 పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటిలో అన్ని సౌకర్యాలు సిద్ధం చేశామన్నారు. భట్టిప్రోలు మండలం వెలాటూరు రోడ్‌లోని విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈవిఎలం పంపిణీ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ కేంద్రం వద్ద నుంచి 12న అన్ని పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కాగా 13న ఎన్నికలు పూర్తయిన అనంతరం ఇవిఎంలను బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములో భద్రపరచనున్నట్లు ఆయన తెలిపారు.

టిడిపితోనే పేదలకు అండ : స్వామి

ప్రజాశక్తి-కొండపి

బడుగు బలహీన వర్గాలకు టిడిపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టిడిపి కూటమి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మండల పరిధిలోని రెగలగడ్డపాలెం, ముప్పరాజుపాలెం, అనకర్లపూడి, నెన్నూరుపాడు, గుర్రపడియ, మూగచింతల గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు పాటుపడింది టిడిపియేనని తెలిపారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రోడ్లకుమరమ్మత్తులు, గ్రామాలలో వీధి దీపాలు, డ్రైనేజ్ వ్యవస్థను గురించి పట్టించుకోలేదన్నారు. గతంలో నారా లోకేష్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. ఎల్ఇడి లైట్లతో వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే మిగిలిపోయిన సైడ్ కాలువల నిర్మాణం చేపడతామని తెలిపారు. పంచాయతీ వ్యవస్థను బలోపేతం



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే స్వామి

చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు బి.యలమందనాయుడు, నాయకుడు బత్తుల నారాయణస్వామి, వసంతరావు, సీతమ్మ, నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి,కాలేషా, బి.ప్రసన్నలక్ష్మి, మన్నెం వెంకటేశ్వర్లు, మారెడ్డి సుబ్బారెడ్డి, చాగంటి శేషయ్య, సూర్యనారాయణ, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసిపితోనే మైనార్టీల సంక్షేమం

రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ షంషీర్ ఆలీ బేగ్

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్ర అభివృద్ధి కోసం, మైనారిటీల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న వైసిపికి సార్వత్రిక ఎన్నికల్లో పట్టం కట్టాలని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఎం. షంషీర్ ఆలీ బేగ్ తెలిపారు. వైసిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఆదిమూలపు సురేష్, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శింగరాయకొండలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని మైనారిటీ సోదరులను కలిసి రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతి కోసం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వారికి వివరించారు. బిజెపిని, దానితో పొత్తు పెట్టుకున్న పార్టీలకు బుద్ధి చెప్పేందుకు ముస్లింలు సిద్ధంగా ఉండాలన్నారు. ముస్లింల రిజర్వేషన్‌పై బిజెపి నాయకులు మాట్లాడుతున్న మాటలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అట్టడుగు వర్గాలకు ఇచ్చినట్లు తెలిపారు. అందులో మైనారిటీలకు 13 కార్పొరేషన్ చైర్మన్లు, నాలుగు ఎమ్మెల్సీలు ఇచ్చినట్లు తెలిపారు. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 7 ఎమ్మెల్యేల టిక్కెట్లను మైనారిటీలకు కేటాయించినట్లు తెలిపారు. మైనారిటీల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు, రాజకీయంగా ఉన్నత స్థాయిని కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు జరగని విధంగా సంక్షేమం ,అభివద్ధి కార్యక్రమాలు మన రాష్ట్రంలో అమలు అవుతున్నట్లు తెలిపారు. అందుకు కారణంగా ముఖ్యమంత్రి జగన్‌కు పేదలపై ఉన్న అభిమానం మాత్రమేనని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడే వైసిపి కొండపి ఎమ్మెల్యే ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి భాస్కర్ రెడ్డిని గెలిపించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు భవిష్యత్తులోనూ అట్టడుగు వర్గాల పేదలకు అందాలంటే వైసిపిని మళ్లీ అధికారంలోకి తీసుకు రావాలన్నారు. గతంలో రాజకీయ పార్టీలు మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందుకు భిన్నంగా ముస్లింల సంక్షేమం కోసం పాటుపడుతున్నట్లు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్లను కల్పించడం వల్ల నేడు వేలాదిమంది మైనారిటీలు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడినట్లు తెలిపారు. పలువురు ఉన్నత చదువులు చదువుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ మైనారిటీ నాయకులు ఎస్‌కె.సలీమ్‌బాషా, ఎస్‌కె.సుల్తాన్, ఎస్‌కె.పటేల్, పఠాన్ రియాజ్, ఎస్‌కె.రియాజ్, అబిద్‌అలీ తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంనిర్వహిస్తున్న మైనార్టీ నాయకులు


వైసిపిలో చేరిన వారితో దద్దాల నారాయణ

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కాశీపురానికి చెందిన పలువురు వైసిపిలో చేరారు. డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగాలంటే వైసిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పశువైద్యశాలలో తనిఖీ

ప్రజాశక్తి-పొన్నలూరు

పొన్నలూరులోని పశు వైద్యశాలను సంవర్ధక శాఖ జిల్లా అధికారి, సంయుక్త సంచాలకులు డాక్టర్ బేబీ రాణి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో పశువుల ఆరోగ్యం కోసం పశుపోషకులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా రైతులకు మినరల్ మిక్చర్ పంపిణీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రంలో పశు వైద్యాధికారి డాక్టర్ పి. కోటేశ్వరరావు, పి.మాల్యాద్రి, పశువైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రానికి నేతివారిపాలెం, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన రైతులు 1,126 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 1,064 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 62 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.299, అత్యల్ప ధర రూ.205 ,సరాసరి ధర రూ.263.18 పైసలు పలికినట్లు వేల నిర్వహణాధి.సునీల్‌కుమార్ తెలిపారు.

తహశీల్దారుకు వినతి

ప్రజాశక్తి -కనిగిరి

ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేయాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయంలో టీడీపీ శ్రేణులు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. టిడిపి రాష్ట్ర నాయకుడు రాచమల్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల భూములకు భద్రత లేకుండా వైసీపీ నాయకుల చేతికి భూములు చేరేలా వైసీపీ ప్రభుత్వం నూతనంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్టును తీసుకొచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో టిడిపి మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు ముచ్చుమారి చెంచిరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పోలీసు కవాతు

మద్దిపాడు : ఓటు హక్కును ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఉపయోగించుకునేలా గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహిస్తున్నట్లు రూరల్ సిఐ అజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని నేలటూరు, పెద్దకొత్తపల్లి, వెల్లంపల్లి, మద్దిపాడు, రాచవారిపాలెం గ్రామాలలో మంగళవారం పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ మహేష్, బిఎస్ఎఫ్‌టి, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పామూరు : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్‌ఐ సైదుబాబు తెలిపారు. పామూరులో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ సైదుబాబు మాట్లాడుతూ ఓటర్లను డబ్బు, బహుమతులతో మభ్య పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

డాక్టర్ ఉగ్రకు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి -కనిగిరి

టిడిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింప రెడ్డికి వద్దులు, వితంతువులు, వికలాంగులు తమ కుటుంబ సభ్యులు ఓటు వేసి గెలిపించాలని వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ధూళిపాళ్ల మల్లికార్జున రావు కోరారు. మండల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే వద్ధులు, వితంతువులు, వికలాంగుల పింఛన్లు పెంపుదల చేస్తామని ఆపార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లు తెలిపారు. పెన్షన్ల పెంపు కోసం టిడిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక నాయకులు పి. నాగేశ్వరరావు శ్రీను, వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర్లు తిరుపతయ్య పాల్గొన్నారు.


వికలాంగుడితో మాట్లాడుతున్న మల్లికార్జునరావు

దద్దాలకు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌కు మద్దతుగా ఆయన సతీమణి దద్దాల మంజు భార్గవి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వమించారు. మండల పరిధిలోని కొండారెడ్డి పల్లి, దాసరపల్లి, మాసాయిపేట, నీలకంఠాపురం గ్రామాల్లో మంజు భార్గవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. తన భర్త దద్దాల నారాయణ యాదవ్, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాయం సావిత్రి, సర్పంచి భవనం కష్ణారెడ్డి, వైస్ ఎంపిపి రుద్రపాటి శోభ, మహిళా అధ్యక్షురాలు కష్టాల బేబీ రాణి, మాజీ సర్పంచి గొబ్బిళ్ల శ్రీను, చింతం శ్రీను, దేవ సహాయం, మోరబోయిన వెంకటేశ్వర్లు, మాల కొండయ్య, మధు, దారా చెన్నయ్య, కలుకూరి నారాయణ, కొండంరాజు, మారబోయిన మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న మంజు భార్గవి


ప్రచారం నిర్వహిస్తున్న కదిరి పార్థసారధి

వైసిపితోనే ప్రజా సంక్షేమం : కదిరి

ప్రజాశక్తి -సిఎస్ పురంరూరల్

ప్రజా సంక్షేమం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తోనే సాధ్యమని కెబిఆర్ విద్యాసంస్థల కరెస్పాండెంట్ కదిరి పార్థసారధి తెలిపారు. వైసిపి అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ సిఎస్ పురం ఎస్‌సి కాలనీలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారధి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు మేకల బాలు, నాయకులు తిరుమలశెట్టి శివాజీ, మన్నెపల్లి పెద్దన్న, పులి మాల్యాద్రి రెడ్డి, తోట అశోక్, జిలకర నారాయణమూర్తి, ఆదినారాయణ, సంగిశెట్టి వాసు, షేక్ ఖాజా, నన్నసాని రాధా కృష్ణ, తోట రమేష్, మాల్యాద్రి, రఫీ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి -కనిగిరి

ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కనిగిరి ఆర్‌డిఒ జాన్ ఇర్విన్ తెలిపారు. స్వీప్ కార్యక్ర మంలో భాగంగా సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ,నైతికంగా ఓటింగ్ వేయడానికి ప్రజలను మరియు ముఖ్యంగా యువతను ప్రేరేపించేందుకు కనిగిరి పట్టణంలో సంకల్పం పేరుతో మెగా బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్వీప్ నోడల్ అధికారి శ్రీరాములు, ఎంపిడిఒ మహేష్ బాబు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధి మంద్రు ప్రవీణ్ కుమార్, పారా లీగల్ వాలంటీరు ఎం.రమేష్ బాబు, గ్రామీణ,పట్టణ సచివాలయం ఉద్యోగులు, బిఎల్‌ఒలు, సెక్టార్ అధికారులు, సూపర్‌వైజర్లు ఉపాధిహామీ సిబ్బంది, మోప్మా సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

కొండపి : ఓటర్లు ఎలాంటి ప్రలోభావాలకు గురికాకుండా నిర్భయంగా , నిజాయితీగా మద్యం వద్దు మనీ వద్దు అనే నినాదంతో ప్రజాసామ్యాన్ని పరిరక్షించే వారికే ఓటు వేయాలని ఎన్నికల అధికారులు తెలిపారు. తహశీల్దారు కార్యాలయం వద్ద నుంచి ఆర్‌టిసి కూడలి వరకూ ఆరు మండలాల ఎంపిడిఒలు, సచివాలయం సిబ్బంది, శిశు సంక్షేమ శాఖ, నోడల్ అధికారి విక్టోరియా రాణి, అంగన్‌వాడీలు ర్యాలీ నిర్వహించారు. సచివాలయ సిబ్బంది బైకు ర్యాలీ నిర్వహించిన ఓటు వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.



ఎన్నికల ప్రచారంలో పానెం చిన్న హనిమిరెడ్డి

సంక్షేమం కోసం వైసిపిని గెలిపించండి

ప్రజాశక్తి - సంతమాగులూరు

రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి కోరారు. జగన్ పాలనలో సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మండలంలోని పుట్టావారిపాలెం, అడ్డరోడ్డు జంక్షన్, పాతమాగులూరు, సంతమాగులూరు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఆయనకు గ్రామాల్లో హారతులు పట్టి పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు. ప్రచార వాహనంలో వీధి వీధి తిరుగుతూ ఓటర్లకు అభివాదం చేశారు. నవరత్నాల పథకాలతో నేరుగా లబ్ధిదారులకు అందించిన ఘనత వైసిపికే దక్కిందని అన్నారు. తనను గెలిపిస్తే ప్రజలకు సేవకునిగా పనిచేస్తానని అన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధి కోసమే వైసిపి పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే పేదలకు మరింత సంక్షేమం అమలు జరుగుతుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పొందిన లబ్ధిని గుర్తు చేసుకొని ఎంఎల్‌ఎగా తనను, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట కైపు సుష్మ, బొల్లినేని రామకృష్ణ, విప్పల ముసలారెడ్డి, ఓరుగంటి కోటిరెడ్డి, గుర్రం కొండలు, నాలి రామారావు, అద్దంకి ఆంజనేయులు, నంబుల కోటేశ్వరరావు, గడ్డం కోటిరెడ్డి, బండి వెంకటరెడ్డి, ఓగిపోయిన వీరయ్య పాల్గొన్నారు.



అల్లూరి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న క్షత్రియ సంఘం

అల్లూరి విగ్రహానికి ఘన నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో సూర్యలంక రోడ్డులో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి మంగళవారం ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తలు మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు విప్లవ భావాలను, పోరాట పటిమను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఆనంద గజపతిరాజు, కాకర్లపూడి భాస్కరరాజు, మంథని విష్ణువర్ధనరాజు, భోగరాజు సీతారామరాజు, మంతెన రామ్మూర్తిరాజు, తోటకూర రాధాకృష్ణరాజు, చింతలపాటి సురేష్ రాజు, టిడిపి నాయకులు కళ్ళం హరినాథరెడ్డి, చాపల సుబ్రహ్మణ్యం, కర్ర కిషోర్, పఠాన్ రాజేష్ పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి - పంగులూరు



దండా అయ్యన్న (ఫైల్)

గుండెపోటుతో ఉపాధి కూలీ మరణించిన సంఘటన మండలంలోని భగవాన్ రాజుపాలెంలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన దండా అయ్యన్న (60) అతని భార్య అంజమ్మ ప్రతిరోజు ఉపాధి హామీ పనికి వెళుతున్నారు. రోజులాగే అయ్యన్న, అంజమ్మ గ్రామంలో చేస్తున్న ఉపాధి పనికి వెళ్లారు. ఉదయం 9 గంటల సమయంలో అయ్యన్నకు అకస్మాత్తుగా ఉండిపోటు రావడంతో పనిచేస్తున్న స్థలంలోనే పడిపోయాడు. వెంటనే అతన్ని హాస్పిటల్ తీసుకెళ్లేందుకు అంబులెన్స్ పిలిపించారు. అంబులెన్స్‌లోకి ఎక్కించేలోపు అతను మరణించాడని ఎపిఒ సంతోషం తెలిపారు. అధికారులు అయ్యన్న కుటుంబాన్ని ఆదుకోవాలని, కుటుంబానికి ప్రభుత్వ సహాయం చేయాలని ఉపాధి కూలీలు కోరారు.

దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - బాపట్ల



సంజీవయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 53వ వర్థంతి సందర్భంగా మైనారిటీ జిల్లా అధ్యక్షులు పటాన్ రాజేష్ సంజీవయ్య చిత్ర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈసందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ప్రజల కష్టాల నుండి పుట్టిన నాయకుడు సంజీవయ్యని అన్నారు. సొంత లాభం కంటే ప్రజా సంక్షేమానికే పాటుపడిన దామోదరం సంజీవయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలని అన్నారు. సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లోనే వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకి దేశంలో మొట్ట మొదటిసారి వృద్ధాప్య పింఛన్ పథకాన్ని అమలు చేశారని అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కోసం బీహెచ్‌ఈఎల్, ఐటిపిఎల్ వంటి కంపెనీలతో పాటు వ్యవసాయ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన అన్నారు. గాజులదిన్నె, వంశధార ప్రాజెక్టులను నిర్మించి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఆనాటి బడ్జెట్లో రూ.77కోట్లు కేటాయించారని అన్నారు. లంచాలను రూపుమాపడానికి దేశంలో మొట్ట మొదటిసారిగా ఎసిబిని ఏర్పాటు చేసిన ఘనత సంజీవయ్యకే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో సిరాజుద్దీన్, తాజుద్దీన్, ప్రభుదాసు, షేక్ దిలీప్, కరిముల్లా, భాష, సుగంధర్ పాల్గొన్నారు.

భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించుకోవాలి

ప్రజాశక్తి - మేదరమెట్ల



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దళిత నేత వలపర్ల సుబ్బారావు

రాష్ట్రంలో ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ ఆధిపత్యం కొనసాగాలంటే టిడిపికి మద్దతు పలకాలని టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు వలపర్ల సుబ్బారావు అన్నారు. కొరిశపాడు మండలంలోని కుర్రవానిపాలెం, తిమ్మనపాలెం గ్రామాల్లో ఎస్సీ కాలనీల్లో ఆయన మాట్లాడారు. టిడిపి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. ఏపీ స్టడీ సర్కిల్‌ను మూసే మూసివేశారని, దళితులకు చదువును దూరం చేశారని అన్నారు. అంబేద్కర్ విద్యా విధానాన్ని దూరం చేశారని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని రద్దు చేశారని గుర్తు చేశారు. దళితులకు అన్యాయం చేసిన జగన్ ఓడించాలని కోరారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎంఎల్‌ఎగా గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎంపిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మంద అమోస్, మంద నాగేశ్వరరావు, రేణంగివరం మాజీ సర్పంచ్ అమర్తపూడి చిన్న, తెలగతోటి రాధాకృష్ణమూర్తి, మేదరమెట్ల టిడిపి యువ నాయకులు ఓ అరవింద్, కాలే మహేష్, మంద పిచ్చియ, పోనూరి నెహెమ్యా, నూతలపాటి సుబ్బారావు, ఓగోరి ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

టిడిపి కూటమితోనే రాష్ట్రాభివృద్ధి: గరటయ్య

ప్రజాశక్తి - పంగులూరు



విలేకరులతో మాట్లాడుతున్న బాచిన చెంచు గరటయ్య

రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడితేనే ప్రగతి సాధ్యమవుతుందని టిడిపి ఎన్నికల కోఆర్డినేటర్ బాచిన చెంచు గరిటయ్య అన్నారు. అద్దంకి ఎంఎల్‌ఎగా గొట్టిపాటి రవికుమార్‌ను, బాపట్ల ఎంపిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. పంగులూరులోని ఆయన స్వగృహంలో మంగళవారం జరిగిన విలేకరులతో మాట్లాడారు. ఒక్క అవకాశం అని రాష్ట్రంలో ఐదేళ్లు పరిపాలన చేసిన జగన్మోహన్‌రెడ్డి అరాచక, విధ్వంసకర పరిపాలన సాగించాడని అన్నారు. సంక్షేమం పేరుతో బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి సాధించిందేమీ లేదన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ సాగునీటి కోసం శ్రీకారం చుట్టి శంకుస్థాపన చేసిన పోలిరెడ్డి ఎత్తిపోతల పథకం ఐదేళ్లలో అడుగు ముందుకు పడని పరిస్థితి ఉందని చెప్పారు. మూడు రాజధానుల పేరుతో విధ్వంసం సృష్టించిన జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పోకడతో రాజధాని లేకుండా చేశాడని అన్నారు. ప్రజా ప్రతినిధులకు స్వేచ్ఛ లేకుండా చేసి నియంత పోకడ పరిపాలన చేశాడని అన్నారు. జగన్ నియంత పాలనకు చెమర గీతం పాడాల్సిన సమయం వచ్చిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడితే అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఆస్తులకు రక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాస రెడ్డి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు రావూరి రంగారావు, సుబ్బారావు, పూనాటి రామాం జనేయులు, నాదెండ్ల రామాంజనేయులు, వీరరాఘవయ్య, సుభాని, రామారావు, నాగార్జున, కొండలరావు, హరికృష్ణ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

ప్రజాశక్తి - రేపల్లె



పోలింగ్ కేంద్రంలో పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషు

ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేల భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ రంజిత్ భాష తెలిపారు. మండలంలోని పేటేరులో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఎబిఆర్ కాలేజ్ నందు ఎన్నికల సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరుగు ఆర్డిఓ కార్యాలయంను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సమస్యాత్మక గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చర్యలను తీసుకున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి గొడవలు లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు.ఆయా ప్రాంతాల్లో వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని కోరారు. పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయాలని కోరారు. ఒక ఓటు కూడా మార్పు తీసుకువస్తుందని అన్నారు. మీకు నచ్చిన నాయకుడికి ఓటు వేసి మంచి లీడర్‌ను ఎన్నుకునే అవకాశం మీ చేతుల్లోనే ఉందన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ హేలా షారోన్ పాల్గొన్నారు.



ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

టిడిపి పాలనలోనే ప్రజాసంక్షేమం

ప్రజాశక్తి - ముండ్లమూరు

టిడిపి పాలనలోనే ప్రజా సంక్షేమం అమలవుతుందని టిడిపి, జనసేన, బిజెపి దర్శి నియోజకవర్గ ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని బసవాపురం, కొక్కెర కొండాయపాలెం, శ్రీనివాసనగర్, జగత్ నగర్, పలుకురాళ్ల తండా, కెల్లంపల్లి, కమ్మవారిపాలెం, వేముల చింతలపూడి, పసుపుగల్లు, ఉల్లగల్లు గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దర్శి నియోజకవర్గంలో త్రాగు సాగునీటి సమస్య అధికంగా ఉందని అన్నారు. తాను గెలిచాక తాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడతానని అన్నారు. విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి చెస్తానని అన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎంఎల్‌ఎగా తనను, ఒంగోలు ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పమిడి రమేష్, మాజీ ఎంపీపీ మందలపు వెంకట్రావు, మాజీ జెడ్పిటిసి వరగాని పౌలు, కొక్కిర నాగరాజు, నాయకులు సీతారామయ్య, నిడమానూరు శ్రీనివాసరావు, జిల్లలమూడి చౌదరి, పిచ్చిరెడ్డి, సుబ్బారెడ్డి, కోదండ రామయ్య, గజ్జల సుబ్బారెడ్డి, ఏడుకొండలురెడ్డి పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న లేబరేటరీ ఓనర్ ఎండి షఫి

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో ఖాదర్ మస్తాన్, బాబా అలీషా, కదిరి ఉరుసు మహోత్సవం సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లో కాలేషా గారి సైదా చాంద్ బి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్స్ ఎక్సరే లేబరేటరీ ఓనర్ ఎండి షఫీ సహకారంతో ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు షేక్ మొహిద్దిన్ భాష ప్రారంభించారు. ఈ సందర్భంగా భాషా మాట్లాడుతూ గత మూడేళ్లుగా ఎండి షఫీట్రస్ట్ పేదలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదలకు రంజాన్ తోఫా ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ, ఆగస్టు 15, జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా గ్రామీణ ప్రాంత పేదలకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. హజరత్ ఖాదర్ మస్తాన్ ఔలియా ఉరుసు సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి కొమ్మాలపాడు వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచి పరిణామమని అన్నారు. కార్యక్రమంలో కాలేషా, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వైసీపీని ఓడించాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

రానున్న ఎన్నికల్లో వైసిపిని ఓడించాలని దళిత మహాసభ జిల్లా అధ్యక్షులు పలతోటి ఆంజనేయ ప్రసాద్ కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. వైసీపీ పాలనలో దళితులు, దళిత ఉద్యోగుల పై దాడులు, హత్యలు పెరిగాయని అన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు బద్దెపూడి షడ్రక్ మాట్లాడుతూ సైకో జగన్ ప్రభుత్వంలో దళిత సబ్ ప్లాన్ నిధులు, దళిత సంక్షేమ పథకాలు రద్దు చేశారని అన్నారు. కార్యక్రమంలో చిన్నగంజాం మండల అధ్యక్షులు మెలతోటి జయప్రకాష్, కారంచేడు మండల అధ్యక్షులు జొన్నలగడ్డ బుజ్జి పాల్గొన్నారు.



సార్వత్రిక సమరం





ఎన్నికల ప్రచారంలో అన్నా కోడలు అనూష

వైసిపి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - పొదిలి

వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరుతూ అన్నా రాంబాబు కోడలు అన్నా అనూష ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని కాటూరివారిపాలెం గ్రామంలో మంగళవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, వెలిశెట్టి వెంకటేశ్వర్లు (శ్రావణి), మాజీ జెడ్పిటిసి సాయి రాజేశ్వరరావు, వైసిపి జిల్లా యువజన భాగం కార్యదర్శి షేక్ రబ్బానీ బాష పాల్గొన్నారు.




నమూనా బ్యాలెట్ ఫ్లెక్సీ ఆవిష్కరిస్తున్న గుణశీల

వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు

ప్రజాశక్తి - బాపట్ల

ఈనెల 13వ జరగనున్న ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చే వికలాంగులకు ఏ విధమైన అసంకర్యానికి గురికాకుండా ఎన్నికల కమిషన్ అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు స్వీప్ (పిడబ్ల్యుడి) నోడల్ అధికారి గుణశీల తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులకు అవసరమైన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే దివ్యాంగులకు ప్రత్యేకమైన వసతులను పర్యవేక్షించారు. అన్ని పోలింగ్ బూతుల వద్ద ర్యాంప్, వీల్ చైర్ సౌకర్యం కల్పిస్తారని తెలిపారు. 'సక్షమ్ యాప్'లో నమోదు చేసుకున్న దివ్యాంగులకు, సీనియర్ సిటిజన్లకు ఆసరా అందించేందుకు స్వచ్ఛంద సంస్థల సేవలు ఉపయోగించుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గడియారం స్తంభం సెంటర్లో స్వీప్ ఫ్లెక్సీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి వై పిచ్చిరెడ్డి, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు పాల్గొన్నారు.



ఇంకొల్లులో ఓటర్లకు గైడు పంపిణీ చేస్తున్న పుష్పలత

ఓటరు గైడ్ పంపిణీ

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్లకు ఓటరు గైడు మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని ఇంకొల్లు పోలింగ్ స్టేషన్ 240, 242లో ఓటర్లకు ఓటరు గైడులను పంపిణీ చేశామని, ఓటర్లు అవగాహన కలిగి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూపర్వైజర్, ఎఎస్ఓ పుష్పలత సూచించారు. కార్యక్రమంలో బిఎల్ఓలు అపర్ణ, రజని పాల్గొన్నారు.

నూరుశాతం పోస్టల్ బ్యాలెట్ పూర్తి

ప్రజాశక్తి - మర్రిపూడి

కొండపి నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్లో మర్రిపూడి ఓటర్లు చైతన్య వంతంగా పాల్గొన్నారు. మండలంలో 99 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా మొదటి రోజు 14, 2వ రోజు 26, 3వ రోజు 45, 4వ రోజు 14మంది ఓట్లు వినియోగించుకుని నూరు శాతం పోలింగ్ నమోదు చేశారు. గత నాలుగు రోజులుగా నియోజకవర్గ కేంద్రమైన కొండెపిలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్1లో 99మంది ఓట్లు వేశారు.

ప్రజల ఆస్తులను కాజేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

ప్రజల ఆస్తులు, భూములను కాజేసేందుకే వైసిపి ప్రభుత్వం లాండ్ టైటిలింగ్ యాక్టును తీసుకొచ్చిందని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. మన ఆస్తులు ఎవరిపేరుకో మార్చుకుంటే కనీసం కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా ఈ చట్టం ద్వారా చేసి ప్రజల ఆస్తులను వైసిపి నేతలు కొల్లేట్టేందుకు పథకం రూపొందించారని పేర్కొన్నారు. కలవకూరులో ఆయన మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను, బాపట్ల ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ను గెలిపించాలని కోరారు. ఇప్పటి వరకూ బిజెపి రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రంలోనూ ఈ లాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు చేయలేదని అన్నారు. అలాంటి చట్టాన్ని జగన్రెడ్డి ఎందుకు చేశారని ప్రశ్నించారు. 2023 అక్టోబరు 31 నుంచే చట్టం అమలులోకి వచ్చినట్టు వైసిపి ప్రభుత్వం జీవో నెం512 ను తెచ్చిందని గుర్తు చేశారు. ఏపీ ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేసి దానికి చైర్ పర్సన్, కమిషనర్, సభ్యులను నియమిస్తూ 2023 డిసెంబర్ 29న వైసిపి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని అన్నారు. ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదని వైసిపి మోసపు మాటలు చెబుతున్నారని అన్నారు. లాండ్, శాండ్, వైన్, మైన్, గంజా, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం కొల్ల గొట్టడం ద్వారా రూ.8లక్షల కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. ఈ పాపపు సొమ్మును భూముల్లోకి తరలించడానికి సివిల్ కోర్టులు అడ్డంకిగా ఉన్నాయని, కోర్టుల రక్షణ నుండి భూములను తొలగించి రెవిన్యూ అధికారులకు అప్పగిస్తూ సివిల్ కోర్టు అధికారాలను కట్టబెడుతూ చట్టం తెచ్చారని అన్నారు. లక్షల ఎకరాలు కబ్జా చేయడానికే ఈ చట్టం తెచ్చారని ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డికి ఓటు వేయడమంటే మన భూ హక్కుల్ని, మన ఆస్తి హక్కులపై అధికారాల్ని పూర్తిగా వైసిపి నాయకులకు కట్టబెట్టినట్లే అవుతుందని అన్నారు. ఈ చట్టంలోని సెక్షన్-5లో టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (టిఆర్ఓ) నియామకం గురించి ఉందని అన్నారు. ఏ వ్యక్తినైనా, వ్యక్తులనైనా టీఆర్ఓగా నియమించవచ్చని అందులో ఉందని అన్నారు. టిఆర్ఓ లుగా జగన్ ముఠా వాళ్లకి నచ్చిన వాళ్లను నియమిస్తారని అన్నారు. ల్యాండ్ టైటిల్ రిజిస్టర్లో అసలు యజమానుల పేర్లకు బదులు వైసిపి వారు చెప్పిన పేర్లు రాయించుకొని భూ కబ్జాలకు పాల్పడుతారని అన్నారు. ఏదైనా ఆస్తి తమ దేనంటూ ఎవరైనా తప్పుడు క్లెయిమ్ దాఖలు చేస్తే ఆ ఆస్తి వివాదంలో వున్నట్టు "డిస్ప్యూట్ రిజిస్టర్" లో టిఆర్ఓ నమోదు చేస్తారని అన్నారు. దీనిపై నిజమైన యజమాని సివిల్ కోర్టుకు వెళ్ళేందుకు అవకాశం లేకుండా ఈ చట్టం నిరోధిస్తుందని అన్నారు. దీని ద్వారా లక్షలాది ఎకరాలు కబ్జా చేయడానికి, కారు చౌకగా కొట్టెయ్యడానికే ఆగమే ఘాల మీద ఈ చట్టం చేశారని అన్నారు. మన ఆస్తులకు మనం యజమానులుగా ఉండాలంటే వైసిపి ప్రభుత్వాన్ని, జగన్ను ఓడించాలని అన్నారు. మన భూములకు రక్షణ ఉండాలంటే టిడిపికి ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. టిడిపి, జనసేన, బిజెపి, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో గొట్టిపాటి రవికుమార్

సంక్షేమ సారథి జగన్ను గెలిపిద్దాం : అన్నా

ప్రజాశక్తి - పొదిలి

రాష్ట్రంలో సంక్షేమానికి పెద్దపెట్టవేస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మార్కాపురం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి అన్న రాంబాబు అన్నారు. మండలంలో ఆముదాలపల్లి, తీగదుర్తిపాడు తదితర గ్రామాల్లో మంగళవారం ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో అన్నా రాంబాబుకు ఘన స్వాగతం పలికారు. గడప గడపకు తిరుగుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ఒంగోలు ఎంపిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మార్కాపురం ఎంఎల్ఎగా తనను గెలిపించాలని కోరారు. ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి, సర్పంచి చిరుపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా రాంబాబు

కాంగ్రెస్తోనే నిరుద్యోగులకు ఉపాధి

ప్రజాశక్తి - కర్లపాలెం

కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి గంటా అంజి బాబు, ఎంపి అభ్యర్థి జెడి శీలం మంగళ వారం ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. యాజలి, దమ్మన వారిపాలెం, బిడారుదిబ్బ, కర్ల పాలెం, సమ్మెటవారిపాలెం, పేరలి, పేరలిపాడు, తుమ్మల పల్లి, పెదపులుగువారిపాలెం, గణపవరం, చింతాయపాలెం, నల్లమోతు వారిపాలెం, కొత్త, పాత నందాయపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజి బాబు మాట్లాడుతూ కాంగ్రెస్తోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తనను గెలిపిస్తే నిత్యం ప్రజలలో ఉంటానని, యువతకు ఉపాధికి కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన పథకాల అందరికి మేలు చేస్తాయని అన్నారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలి కారు. యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎంఎల్ఎగా తనను, ఎంపిగా జెడి శీలంను గెలిపించాలని కోరారు. గంటా నవీన్, శంకర్, శ్రీనివాసరెడ్డి, బాబూరావు, మనోహర్, కిరణ్, బన్ను, శ్రీను, కుమార్, క్రాంతి, గాయత్రి పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో గంట అంజిబాబు

టిడిపి అభ్యర్థి కందుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - పొదిలి

రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపి అభ్యర్థులను గెలిపించాలని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సోదరి యేరువ లక్ష్మీ, టిడిపి మహిళా నాయకులు పట్టణంలోని 9, 10వ వార్డుల్లో హైదరాబాద్ లాడ్జి దగ్గర నుండి బెల్లంకొండ నగర్, బ్యాంక్ కాలనీల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఎంఎల్ఎ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని కోరారు. టిడిపి అధ్యక్షులు మీగడ ఓబులురెడ్డి, ముల్లా ఖుర్దూష్, ఎస్కె రసూల్, బెల్లంకొండ శ్రీనివాస్, సురేష్, సోమిశెట్టి శ్రీదేవి పాల్గొన్నారు.



ప్రచారంలో కందుల సోదరి యేరువ లక్ష్మీ

సంక్షేమం కోసం వైసిపిని గెలిపించండి

ప్రజాశక్తి - రేపల్లె

ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో వైసిపి నాయ కులు ఎన్నికల ప్రచారం ము మ్మరం చేశారు. మండలం లోని పోటుమేరక, వడ్డీవారి పాలెం, బొందలగరువు, తుమ్మల, మొల్లగుంట గ్రామా ల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు, యువకులు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఈవూరు గణేష్కు ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి సంక్షేమ పథకాలు అందజేశారని అన్నారు. సంక్షేమ పథకాలు ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరు వైసీపీకి స్టార్ క్యాంపెనర్లేనని అన్నారు. ఈనె 13న జరిగే ఎన్నికల కురుక్షేత్రంలో తమను గెలిపించాలని కోరారు. వైసీపీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మండలి అంజయ్య మాట్లాడుతూ మోపిదేవి వెంకట రమణరావు సహకారంతో డాక్టర్ గణేష్ విజయం సాధిస్తారని అన్నారు. 13న జరిగే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి డాక్టర్ ఈఊరి గణేష్ విజయం సాధిస్తారని అన్నారు. 175 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా వైసిపి అధినేత జగన్ పనిచేస్తున్నారని అన్నారు. ఆయన సంకల్పానికి తోడుగా నిలవాలని కోరారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోటుమెరక సర్పంచ్ కాగితాల హనుమప్రసాద్, వడ్డీవారిపాలెం సర్పంచ్ సునీత, మొల్లగుంట సర్పంచ్ రేవు నాంచారమ్మ, తుమ్మల సర్పంచ్ తుపాకుల దీపిక, వైసిపి రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, వర్రే భాస్కరరావు, బండిరెడ్డి సాంబశివరావు పాల్గొన్నారు.



ప్రచారంలో మోపిదేవి, ఎంఎల్ఎ అభ్యర్థి గణేష్

యువత భవిష్యత్తుకు కృషి చేసిన జగన్

ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా రాంబాబు

ప్రజాశక్తి - మార్కాపురం

రాష్ట్రంలో యువతకు బంగారు భవిష్యత్తు అందించేందుకు సిఎం వైఎస్ జగన్ మోహన్రెడ్డి గత ఐదేళ్లగా ఎంతో కృషి చేశారని వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా రాంబాబు అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో 30మంది టిడిపికి చెందిన యువకులు కౌన్సిలర్ కరీముల్లా, టి వెంకటరావు, బెల్లంకొండ గోపీ, కంభం వెంకట రమణ ఆధ్వర్యంలో అన్నా రాంబాబు సమక్షంలో వైసిపిలో మంగళవారం చేరారు. పట్టణంలోని జవహర్ నగర్ ఎంఎల్ఎ అన్నా కార్యాలయంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి వైసిపి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై వైసీపీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. ఏనుగుల సాయి, ఏనుగుల శివ, ఏనుగుల ప్రవీణ్, భూపాని కిరణ్, ఇవి వెంకట్, సాయి, అశోక్, శివారెడ్డి, శేఖర్, అజయ్, విష్ణు, మౌలాలి, హరి, కాశీ, మహేంద్రా, మహేష్, ఉమా మహేష్, రేవంత్, మోహన్, అరవింద్, రంగా, మనోజ్, శివ, గోపీ, ఇమ్రాన్ పాల్గొన్నారు.



వైసిపిలో చేరిన వాళ్లతో అన్నా రాంబాబు



సార్వత్రిక సమరం



గ్రామాల అభివృద్ధే ధ్యేయం : బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

గ్రామాల అభివద్ధి తన ధ్యేయమని వైసిపి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కొర్లమడుగు, కష్ణాపురం, శామంతపూడి, నిమ్మారెడ్డిపాలెం గ్రామాలలో జిల్లా పరిషత్ చైపర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నందినీతో కలిసి శివప్రసాద్ రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివద్ధికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. గ్రామాల్లోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. అదేవిధంగా కొన్ని గ్రామాల్లో జిల్లా పరిషత్ నిధులతో రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. మిగిలిన గ్రామాల్లోనూ రోడ్లు, సైడ్ కాలువలు ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో తమ కుటుంబం 20 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్నటుల తెలిపారు.



ప్రచారం నిర్వహిస్తున్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

2004లో తన తండ్రి సుబ్బారెడ్డి, 2009లో తాను ఎమ్మెల్యేగా గెలుపొందినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలోని సమస్యల గురించి తనకు తెలుసునని ఎమ్మెల్యేగా ఆదరిస్తే వాటి పరిష్కారానికి తన వంతు కషి చేస్తానన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మైనార్టీలకు సమన్యాయం జరగాలి అంటే వైసీపీకి పట్టం కట్టాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలనికోరారు. తన తండ్రి హయాంలో నిమ్మారెడ్డి పాలెంకు ఆర్‌అండ్‌బి రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. తనకు పదవి ఉన్నా లేకపోయినా దర్శి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బత్తుల సుబ్బలక్ష్మి, సుబ్బారెడ్డి, పోతంశెట్టి సీతారామమ్మ, మురళి, అమరా గంగమ్మ, ఎంపిటిసిలు ఇల్లూరు సుబ్బారెడ్డి, సాదినేని సౌజన్య, వెంకటేశ్వర్లు, నాయకులు సద్ది పుల్లారెడ్డి, మండాది శ్రీనివాసరావు, ఆదినారాయణ, శ్రీనివాసరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసిరెడ్డిపల్లికు చెందిన కాసు సుబ్బారెడ్డి, కాసు కోటిరెడ్డి, కాసు గోవర్ధన్‌రెడ్డి, శివయ్య వైసిపిలో చేరారు. శివప్రసాద్ రెడ్డి వారికి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రాంభూపాల్‌రెడ్డి, ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచి చింతలపూడి శ్రీనివాస్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు వైసిపి కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. టంగుటూరు మండల పరిధిలోని తేటుపురం, పసుపు కుదురు, అనంతవరం, వెలగపూడి, తాళ్లపాలెం, జరుగుమల్లి మండలంలోని అక్కచెరువు పాలెం, వావిలేటిపాడు, జరుగుమల్లి పంచాయతీ పరిధిలోని ఎస్‌సి కాలనీ, ఎడ్లూరుపాడు గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటింటికి అందజేసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. జనసేన, టిడిపి బిజెపితో పొత్తు పెట్టుకుని దళిత, ముస్లింలతో ఆడుకుంటున్నారని వివరించారు.తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కొండేపి నియోజకవర్గాన్ని మోడల్ నియోజక వర్గంగా తీర్చి దిద్దుతానని తెలిపారు. వైసిపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. అనంతరం దళిత కాలనీలను సందర్శించి వైసిపి దళితులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

ఇండియా వేదిక కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవరపల్లి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-పిసిపల్లి

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఇండియా వేదిక కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి దేవరపల్లి సుబ్బారెడ్డి తెలిపారు. రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి గెలిపించాలని కోరుతూ సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పరిధిలోనిబట్టుపల్లి, పిసిపల్లి, పెదఒరిమడుగు, వెంగళాయపల్లి, పెదఇర్లపాడు, మారేళ్ళ, పెదఅలవలపాడు గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కూటమికి, వైసిపి ఓటు వేసే బిజెపికి వేసేనట్లేనని తెలిపారు. ఆ పార్టీలు కేంద్రంలోని బిజెపికి సాగిలపడి మద్దతు ఇస్తున్నాయని విమర్శించారు. బిజెపికి వ్యతిరేకంగా నిలబడేది వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీలేనన్నారు. కాంగ్రెస్ హయాంలోనే కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి అనేక ప్రాజెక్టులు తీసుకొచ్చిందన్నారు. వలసల నివారణ కోసం నిమ్జ్‌ను మంజూరు చేసిందన్నారు. పిసిపల్లి మండలంలో తాగునీటి అవసరాల కోసం పాలేరు రిజర్వాయర్‌కు నిధులు కేటాయించింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. తెలుగుదేశం, వైసిపి ఆ ప్రాజెక్టుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎన్నికల ప్రాజెక్టునే మిగతా పార్టీలు అభివృద్ధి జపం చేస్తున్నాయే కానీ చిత్తశుద్ధితో పని చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోనికి వస్తే రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫి, 10 సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా, రూ.5 లక్షలతో సొంత ఇల్లు, ఉపాధి కూలీలకు రోజుకు రూ.400 కూలి, వృద్ధులకు, వితంతువులకు రూ.4వేలు పింఛను, వికలాంగులకు రూ.6వేలు పింఛను ఇస్తామన్నారు. కేంద్రంలో 10 సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెదఇర్లపాడులో ఇస్త్రీ చేసి ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కనిగిరి డివిజన్ నాయకులు బడుగు వెంకటేశ్వర్లు, యేసుదాస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పి.వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సంగటి మల్లికార్జునరెడ్డి, నాయకులు విజయరాఘవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.



ఇస్త్రీ చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్న దేవరపల్లి సుబ్బారెడ్డి



టిడిపిలో చేరిన వారితో లలిత సాగర్

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-దర్శి

మండల పరిధిలోని పోలేపల్లి ఎస్‌సి కాలనీకి చెందిన పలువురు టిడిపిలో చేశారు. టిడిపి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత సాగర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కందుల నారపరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఉగ్ర

బీసీల పక్షపాతి చంద్రబాబు : ఉగ్ర

ప్రజాశక్తి -కనిగిరి

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల పక్షపాతి అని టిడిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. డాక్టర్ ఉగ్ర క్యాంపు కార్యాలయంలో బీసీ డిక్లరేషన్ కరపత్రాలు మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టోలో బీసీలకు రక్షణ చట్టం తీసుకువస్తామని ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల్లో బీసీలు టిడిపి అండగా నిలవాలని కోరారు.

మద్దతు తెలిపిన స్టాంపు వండర్లు,

టిడిపి కనిగిరి నియోజక అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని స్థానిక స్టాంపు వెండర్లు, దస్తావేజులేఖర్లు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి తమ మద్దతు తెలిపారు. దస్తావేజులేఖర్లు, స్టాంప్ వెండర్లు సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.



టిడిపిలో చేరిన వారితో విజయకుమార్

బిఎన్ సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని చీర్వానుప్పలపాడు గ్రామంలో 20 కుటుంబాల వారు మంగళవారం టిడిపిలో చేరారు. టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్.విజయకుమార్ వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మారుతి, టిడిపి మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్ కుమార్,గ్రామ అధ్యక్షుడు కనుపర్తి చిన్న , మేడికొండ మురళి ,గుమ్మడి సాయిబాబా, షేక్ ఖాజావలి ,వలేటి మోహన్‌రావు, వెంకటేశ్వర్లు పోలినేని వెంకట్రావు ,చుండూరి వెంకటేశ్వర్లు ,అప్పల రామచంద్రరావు , కట్టా చంద్రశేఖర్ ,జాగర్లమూడి హరిబాబు ,పొద శ్రీధర్, పోలవరపు శ్రీకాంత్ ,ధనుష్ సాయిచరణ్, సంజీవరావు,ముత్తయ్య, సత్యానంద్ పాల్గొన్నారు. అదేవిధంగా మాచవరం ఎస్‌సి ,బిసి కాలనీలకు చెందిన పలువురు గుమ్మడి విజయ్ ,బెల్లం సురేంద్ర ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరారు. విజయకుమార్ వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భూపతి మురళీ, ధనుష్ , బాలినేని నాగేశ్వరరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కోన రఘుపతి

వికలాంగుల ప్రత్యేక భవనానికి కృషి

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలో వికలాంగులకు ప్రత్యేక భవనం ఏర్పాటు చేస్తామని ఎంఎల్ఎ కోన రఘుపతి, ఎంపీ నందిగం సురేష్ హామీ ఇచ్చారు. వికలాంగుల భవిష్యత్తు కోసం తాము సిద్ధం సభను స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో మంగళవారం నిర్వహించారు. జగన్ ప్రభుత్వంలో ఇంటి వద్దనే పింఛన్లు, సంక్షేమ పథకాలు వికలాంగులకు అందజేసినట్లు తెలిపారు. వికలాంగుల కోసం ప్రత్యేక భవనాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో అర్హులైన వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ళు, వారికి అవసరమైన ఇతర ఉపకరణాలు ఉచితంగా అందజేస్తామన్నారు. ఎన్నికలు అయ్యాక ఆరు నెలల్లో భవన నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో వికలాంగుల నాయకుడు చల్లా రామయ్య మాట్లాడుతూ మూడోసారి ఎంఎల్ఎగా కోన రఘుపతి, రెండోసారి ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించుకుని మళ్ళీ జగనన్నను సీఎం చేసుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సభలో మల్లెల మౌనిక, గుంజి ఏడుకొండలు పాల్గొన్నారు.



సమావేశంలో జనసేన నేత మహేష్

నిన్ను నమ్మం జగన్ : మహేష్

ప్రజాశక్తి - రేపల్లె

ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పటం, అదే నిజమని ప్రజలను నమ్మించటం వైసిపి నాయకులకు అలవాటుగా మారిందని జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ధ్వజమెత్తారు. స్థానిక జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అసత్య ప్రచారంపై మండిపడ్డారు. చిక్కని చిరునవ్వు మాటున చేదు అబద్ధాలు మాట్లాడటం వైసీపీ నేతలు ఎజెండాగా మార్చుకున్నారని ఆరోపించారు. లంచాలు లేకుండా పాలించామని చెప్పుకుంటున్న సిఎం ఇసుక, మద్యం వ్యాపారాల్లో పెద్ద ఎత్తున అవినీతి సొమ్ము దోచుకోలేదాని ప్రశ్నించారు. సామాజిక సాధికారత యాత్రలు చేపట్టిన వైసీపీ నాయకులకు పట్టణంలోని కాపులు గుర్తుకు రాలేదాని ప్రశ్నించారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి వాహనంపై కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌కు, పట్టణ అధ్యక్షునికి చోటు కల్పించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబు రాష్ట్రంలో సెంటు స్థలం కూడా పేదలకు ఇవ్వలేదని మాట్లాడటం సిఎం హెూదాలో తగదని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం 99శాతం హామీలు అమలు చేశామని ఎలా చెప్తున్నారని ప్రశ్నించారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేశారా, జాబ్ క్యాలెండర్ ఇచ్చారా, ప్రత్యేక హెూదా తీసుకువచ్చారా, రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణం పూర్తయ్యాయాని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు ఇస్తున్నామంటున్న ప్రభుత్వం 27పథకాలను తీసేసిన సంగతి మర్చిపోయారాని ప్రశ్నించారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని ఎందుకు నిలిపి వేశారని ప్రశ్నించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, రాష్ట్ర అభివృద్ధికి విజన్ కలిగిన చంద్రబాబు ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డెక్కారని, అంగన్‌వాడీలు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, సర్వశిక్ష అభియాన్ ఇలా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాల పేర్లు మార్చి వాటికి అనేక రకాల ఆంక్షలు పెట్టి అర్హులకు పథకాలు అందకుండా చేసిన ఘనత వైసిపిది కాదాని అన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎంఎల్ఎగా అనగాని సత్యప్రసాద్, ఎంపీగా టి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు.

టిడిపి పాలనలోనే గిరిజన సంక్షేమం

ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్


ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని కామేపల్లి కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన గిరిజనుల ఆత్మీయ సమావేశంలో టిడిపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడారు. టిడిపి హయాంలో ఉచిత విద్యుత్ పథకం, గిరిపుత్రిక కళ్యాణ పథకం, గిరిజన యువతికి పెళ్ళి పీటలపైనే రూ.50వేలు ఆర్థిక సహాయం, ఎన్‌టిఆర్ విద్యోన్నతి, అంబేద్కర్ విదేశీ విద్యా పథకం, గిరిజన అటవీ హక్కుల చట్టం, నైపుణ్య శిక్షణాభివృద్ధి, గృహ నిర్మాణాలకు రూ.50వేలు నుండి రూ.లక్ష వరకు ఆర్థిక సహాయం, ఎన్ఎస్‌టిఎఫ్‌డిసి పథకం ద్వారా ఇంటర్నెట్ సెంటర్స్, టెంట్ హౌస్, డైరీ ఫామ్స్, ఇన్నోవా కార్లు, బొలేరా వాహనాలు, ట్రాక్టర్లు, లారీలు ఇచ్చి స్వయం ఉపాది కల్పన చేసినట్లు గుర్తు చేశారు. మత్స్యశాఖ ద్వారా 90శాతం రాయతీతో సైకిళ్ళు, వలలు, టివిఎస్ మోటార్ సైకిళ్ళు, పడవలు, ఆటోలు, 4 చక్రాల వాహనాలు అందజేసినట్లు తెలిపారు. భూమి కొనుగోలు పథకం, గిరిజనులకు 50ఏళ్లకే వృద్ధాప్య ఫించను, 35ఏళ్ల మహిళలకు, ఒంటరి మహిళా పించను ఇచ్చినట్లు తెలిపారు. ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులతో రోడ్లు, త్రాగునీరు,



గిరిజన సమావేశంలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

విద్యుత్ వంటి మౌళిక సదుపాయాలు కల్పన, పరిశ్రమలు స్థాపించుటకు ఎస్‌టిలకు 35శాతం, మహిళా పారిశ్రామిక వేత్తలకు 45శాతం రాయితీలు అందజేసినట్లు తెలిపారు. స్పెషల్ డిఎస్‌సి ఫర్ ట్రైబుల్స్, గిరి నెట్ పథకం, ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్స్, మని గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు నిర్మాణం వంటి పథకాలను 2019లో వచ్చిన జగన్ ప్రభుత్వం అన్నింటిని రద్దు చేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేశారని పేర్కొన్నారు. జరిగిన అన్యాయం గురించి తెలుసుకుని ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను, ఎంపీగా తేనేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు.



మాట్లాడుతున్న ముస్లిం పెద్దలు

ముస్లిముల ఆత్మీయ సమ్మేళనం

ముస్లిముల ఆత్మీయ సమ్మేళనం ఒంగోలు నగరంలో టిడిపి కూటమి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు టిడిపికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ పాల్గొన్నారు.

- ప్రజాశక్తి, ఒంగోలు కలెక్టరేట్

సమర్ధవంతంగా ఎన్నికలు జరపాలి

కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - మార్కాపురం

ఎన్నికలు మర్ధవంతంగా ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎఎస్ దినేష్ కుమార్ అధికారులకు సూచించారు. స్థానిక ఎస్‌వికెపి కాలేజీలో ఏర్పాటు చేసిన ఈవిఎం స్ట్రాంగ్ రూమును ఆయన మంగళవారం పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ పరికరాలను భద్రపరిచిన తీరును అడిగి తెలుసుకున్నారు. వాటికి కల్పిస్తున్న భద్రత ఏర్పాట్లపైనా ఆరా తీశారు. ఇదే ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఒంగోలు లోక్‌సభ ఎన్నికల్లో ఉపయోగించే ఈవిఎంల కమిషనింగ్ ప్రక్రియ పరిశీలించారు. ఎలాంటి లోపాలు లేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. లైటింగ్, బ్యారికేడ్ల ఏర్పాటులో స్థానిక రిటర్నింగ్ అధికారి రాహుల్ మీనాకు పలు సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరుగుతున్న జెడ్‌పి ఉన్నత పాఠశాలను సందర్శించారు. మౌలిక సదుపాయాలు, పోలింగ్ తీరును పరిశీలించారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే ఉద్యోగులందరూ వాళ్లకి కల్పించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వినియోగించుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం ఒక ఉద్యోగికి యుపిఐ. విధానంలో ఒకరు డబ్బులు పంపినట్లు వచ్చిన వార్తలపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఉద్యోగి స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన : మండలంలోని పెద్ద నాగులవరం, నికరంపల్లె, జమ్మనపల్లి, కొలభీమునిపాడు పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. విధుల్లో పాల్గొనేందుకు వచ్చే సిబ్బందికి వసతి కల్పించేందుకు చేస్తున్న ఏర్పాట్లపై ఆరా తీశారు. మౌలిక సదుపాయాలపై అధికారులకు సూచనలు చేశారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, తహశీల్దారు రవికుమార్, సెక్టార్ ఆఫీసర్ డి శ్రీనివాసులు ఉన్నారు.



ఎన్నికల ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

తెలుగుదేశంతోనే సంక్షేమం సాధ్యం

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

టిడిపితోనే ముస్లిం సంక్షేమం సాధ్యమని ముస్లిం మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు. స్థానిక కాలేజ్ రోడ్డులోని సౌజన్య కళ్యాణ మండపంలో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం మంగళవారం నిర్వహించారు. టిడిపి అభ్యర్థి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి మౌలానా ముస్తాక్ అహ్మద్ హాజరయ్యారు. కేంద్రం సహకారం కోసమే టీడీపీ, బీజేపీతో పొత్తు పెట్టుకుందని అన్నారు. గతంలోకూడా టీడీపీ బీజేపీతో పొత్తు పెట్టుకుందని గుర్తు చేశారు. మైనార్టీలకు ఎలాంటి హానీ కలగలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. టిడిపి ఆధికారంలో ఉన్నప్పుడు ముస్లింలకు పెద్ద పీట వేసిందని అన్నారు. 2014నుంచి 2019మధ్య కాలంలో మసీదుల అభివృద్ధి రూ.కోట్ల నిధులు ఖర్చు చేశామన్నారు. 2018లో కర్నూలులో ఇస్తేమా రూ.10కోట్లు టీడీపీ ఇచ్చిందని గుర్తు చేశారు. సిఎఎ బిల్లుకు వైసీపీ పార్లమెంట్‌లో మద్దతు తెలపడమే కాకుండా రాష్ట్రంలో నోటిఫికేషన్ సైతం తెచ్చిందన్నారు. మంచి పనులు చేస్తున్న టీడీపీపై నిందలు వేయడం పద్ధతి కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంఎల్ఎగా కందుల నారాయణరెడ్డిని, ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఇమ్మడి కాశీనాథ్, సయ్యద్ సాదిక్, పి ఇబ్రహీం ఖాన్, రసూల్, షేక్ ఖాజా షరీఫ్, టిడిపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, షేక్ మహబూబ్ బాషా, మొగల్ ఫిదా హుస్సేన్ బేగ్, దూదేకుల మస్తాన్, పి గులాబ్ ఖాన్, సయ్యద్ హుస్సేన్ పీరా, మయూరి ఖాసీం, షేక్ నాసర్ సాహెబ్, డి ఆదం సాహెబ్ పాల్గొన్నారు.



రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్

రైతులను కలవరపెట్టిన అకాల వర్షం

ప్రజాశక్తి - పర్చూరు

అకాల వర్షం అన్నదాతల్ని కంటిమీద కునుకు లేకుండా చేసింది. కళ్లాల్లో ఎండబెట్టిన ఎండుమిర్చి వానకు తడిచిపోతుందేమోనని రైతులు భయాందోళనకు గురయ్యారు. పరదాల కోసం ఉరుకులు, పరుగులు తీశారు. ఒకపక్క వేసవి తాపంతో ప్రజలు అల్లాడుతున్న సమయంలో అకాల వర్షం మబ్బులు పట్టడం వేసవి తాపాన్ని తీర్చినప్పటికీ రైతులకు మాత్రం నోటికాడికొచ్చిన పంట దెబ్బతింటుందని భయపెట్టింది. పొగాకు మండేలు తీసి చెక్కులు కట్టే సమయంలో ఈ వర్షం రావడంతో పరదాలు కప్పుకున్నారు. చేలల్లో ఎండబెట్టిన చివరి కోత పొగాకు ఈ వర్షానికి భూమిలో తడిచిపోయింది. దీనివల్ల కొంతమంది పొగాకు రైతులు ఇబ్బంది పడ్డారు. వర్షం దెబ్బకు ప్లాస్టిక్ పట్టల కోసం రైతులు పరుగులు తీశారు.



మేఘావృతమైన ఆకాశం

టిడిపిని గెలిపించండి : హీరో నారా రోహిత్

ప్రజాశక్తి - చెరుకుపల్లి

టిడిపిని గెలిపించాలని సినీ హీరో, చంద్రబాబు సోదరుని కుమారుడు నారా రోహిత్ కోరారు. మండలంలోని బలుసులపాలెం పంచాయతీలోని మెట్ట గౌడపాలెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. బలుసులపాలెంలో ఏర్పాటు చేసిన టిడిపి ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడపడానికి టిడిపిని గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రగతి, రేపల్లె అభివృద్ధికి టిడిపిని గెలిపించాలని సినిమా కమెడియన్ రఘు కోరారు. టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ గ్రామస్తులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. తనను గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పొలిటికల్ ఇన్చార్జి పుషడపు కుమారస్వామి, సర్పంచ్ కొనకాల నాగమల్లేశ్వరి, మాజీ ఎంపీటీసీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, ఈవూరి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో సినీ హీరో నారా రోహిత్

రాష్ట్రస్థాయిలో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పొదిలి

పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఐఎన్ఎస్‌టిఇ ప్రతిభా పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనుపర్చారు. మొదటి 7 ర్యాంకులు సాధించిన పాఠశాల విద్యార్థులు జె హర్షిణి రాష్ట్ర ద్వితీయ స్థానం, ఎస్‌కె షోయబ్ తృతీయ, బి ఊహాశివలీల, ఈ హేమంత్ 4 4వ ర్యాంకు, డి పావనిశ్రీ, ఎం ఆశ్లేషా 5వ స్థానాల్లో నిలిచారు. వీటితో పాటుగా 21కన్సోలేషన్, 54గోల్డ్ మెడల్స్, మరో 177 మెరిట్ సర్టిఫికెట్స్ పొంది ప్రకాశం జిల్లాలోనే నెంబర్ వన్ విద్యా సంస్థగా సత్తా చాటినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను గీతాంజలి విద్యా సంస్థల ఛైర్పర్సన్ డాక్టర్ కె భాగ్యలక్ష్మి, డైరెక్టర్స్ దుర్గా ప్రసాద్, ప్రజ్వల అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న భాగ్యలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారులు

ఘనంగా ఆశా డే

ప్రజాశక్తి-పెద్దారవీడు

పెద్దారవీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆశా కార్యకర్త తమ తమ గ్రామాల పరిధిలోని గర్భిణులను త్వరితగతిన ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో నమోదు చేయాలని, వారు ఖచ్చితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయ్యే విధంగా ప్రతి గ్రామంలోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలోని అనుమానాస్పద క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులను పరీక్షలకు పంపించాలని సూచించారు. క్షయ వ్యాధిని నిర్మూలించి క్షయ వ్యాధి రహిత సమాజం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సుభాని, ఆరోగ్య కార్యకర్తలు, మలేరియా హెల్త్ సూపర్‌వైజర్ ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

'దాచూరి' సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఉపాధ్యాయ ఉద్యమ నేత దివంగత దాచూరి రామిరెడ్డి సేవలు మరువలేనివని యుటిఎఫ్ మండల అధ్యక్షుడు మొద్దు నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం పెద్దదోర్నాలలోని యుటిఎఫ్ కార్యాల యంలో దాచూరి రామిరెడ్డి 8వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమంలో వచ్చిన అవకాశవాద ధోరణులను ఎదిరించి చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయాలతో ఉద్యమాన్ని నిర్మించాలనే ధ్యేయంతో అప్పారి వెంకటస్వామి, నాదెళ్ల సీతారామాచారి, సూర్యనారాయణరాజు లాంటి నేతలతో కలిసి 1974 ఆగస్టు 10న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారన్నారు. యుటిఫ్ ఆవిర్భావం నుంచి ఆయన రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తుండేవారని గుర్తు చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షునిగా 1981 నుంచి 2000 మధ్య సేవలందించారన్నారు. సమరశీల పోరాటాలు నడవడమే కాకుండా, ఒక్క రోజు సమ్మెతో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావును ఒప్పించి రీ గ్రూపింగ్ స్కేల్స్‌పై ఆధారపడిన ఆటోమాటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేల్ తేవటంలో ఆయన దూరదృష్టి, నాయకత్వ లక్షణంతో పాటు సమయస్ఫూర్తి కనిపిస్తుందని అన్నారు. నిరాడంబరత, నిజాయితీ, ఆదర్శవంతం కలగలిసిన జీవనశైలి ఆయనదన్నారు. 16 ఏళ్ల ఉద్యోగ సర్వీసును వదలి యుటిఫ్‌లో పూర్తికాలం కార్యకర్తగా పనిచేశారని అన్నారు. 1982లో యుటిఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉంటూ తూర్పు రాయలసీమ నియోజకవర్గం నుంచి శాసన మండలి సభ్యునిగా గెలుపొందారన్నారు. 2007లో మరలా ఎంఎల్‌సిగా విజయం సాధించారన్నారు. 1981-84 మధ్య ఉపాధ్యాయులు సాధించుకున్న రీగ్రూపింగ్ స్కేళ్లు, ప్రధానోపాధ్యాయులను స్కేల్స్, బిఇడి అర్హత లేకుండా ఎస్‌జిటి ఉపాధ్యాయులకు టైం స్కేల్ భాషా పండితుల 1983 అప్ గ్రేడేషన్, ఎయిడెడ్ టీచర్లకు డైరెక్ట్ పేమెంట్, ఎయిడెడ్ ఉపాధ్యాయుల ఉద్యోగ రక్షణ, రిటైర్మెంట్ సౌకర్యాల వంటివన్నీ ఆయన నేతృత్వంలో జరిగిన ఉమ్మడి పోరాట విజయాలన్నారు. ఆయన అడుగు జాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షుడు మందగిరి వర్ధన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు కోటేశ్వరరావు, ఏడుకొండలు, గోపాల్, మొహంతునాయక్ తదితరులు పాల్గొన్నారు.



దాచూరి రామిరెడ్డికి నివాళి అర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

నా మద్దతు 'కుందురు'కే..

- స్వతంత్ర అభ్యర్థి ముడియం వెంకట రామిరెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు



పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి సమక్షంలో మాట్లాడుతున్న ముడియం వెంకట రామిరెడ్డి

మే13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ వైసీపీకి ఓటు వేయాలని గిద్దలూరు నియోజక వర్గ స్వతంత్ర అభ్యర్థి ముడియం వెంకట రామిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రవీణ్ లాడ్జి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి సమక్షంలో మాట్లాడారు. తాను గిద్దలూరు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నప్పటికీ, పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి కోరిక మేరకు తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తనకు, పిడతల కుటుంబానికి సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. గతంలో పిడతల కుటుంబ హయాంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి కోరిక మేరకు తాను వైసీపీకి మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. కాబట్టి రాబోయే ఎన్నికలలో తనకు ఓటు వేయాలని అనుకున్న ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డికి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

ఆ స్థాయి అనురాధకు లేదు: జంజనం

ప్రజాశక్తి-చీరాల

చీరాల మాజీ శాసనసభ్యులు, సీనియర్ రాజకీయ నాయకులు కరణం బలరామ కృష్ణమూర్తిని విమర్శించే స్థాయి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధకు లేదని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చీరాల వచ్చిన ఎమ్మెల్సీ అనురాధ విలేకరుల సమావేశంలో తమ నాయకులు కరణం బలరాంపై చేసిన విమర్శలను ఖండిస్తూ మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. 2019 ఎన్నికలలో బలరాం టిడిపిలో గెలిచినప్పటికీ నియోజకవర్గ అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం పార్టీ మారారే తప్ప వ్యక్తిగత వ్యాపారాల కోసం కాదని అన్నారు. అలాంటివి ఆయన చరిత్రలో లేవని పేర్కొన్నారు. చీరాల ప్రజలు కరణం బలరామకృష్ణమూర్తి పాలనలో ఎంతో ప్రశాంతంగా ఉన్నారన్నారు. మంచి వాతావరణంలో రాజకీయ ప్రచారాలు చేసుకోవాలే కానీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. చదుకున్న మహిళగా అనురాధ అంటే గౌరవం ఉందని, మరోసారి ఇలాంటి అవాకులు చవాకులు పేలితే చీరాల చేనేత మహిళలు బుద్ధి చెప్పాల్సి వస్తుందని అన్నారు. సమావేశంలో చేనేత నాయకులు బండారు జ్వాల, మాజీ కౌన్సిలర్ కల్లగుంట అంజమ్మ, గుంతి శ్రీను, చిలకోటి శ్రీను పలువురు పాల్గొన్నారు.

న్యాయవాదులకు అండగా ఉంటా: ఆమంచి

కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా: వేదిక నాయకులు

ప్రజాశక్తి-చీరాల



ఆమంచిని సత్కరిస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు

న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం వారికి అన్నివేళలా అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో ఉన్న బార్ అసోసియే షన్ సమావేశపు హాలులో బార్ అసోసియేషన్ సభ్యులను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది ఎం చలపతిరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవ రమేష్, పలువురు సభ్యులు ఆమంచికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బార్ అసోసియేషన్ సభ్యులు అందరూ మద్దతు తెలియజేసి తన గెలుపునకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా ఇండియా కూటమి నాయకులు ఎన్నికల కార్యక్రమంలో భాగంగా పట్టణంలోనూ, ఈపూరిపాలెంలో ప్రచార రథంతో ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, విభజన హామీలు అమలు జరగాలన్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. టిడిపి, వైసిపి రెండు పార్టీలు మతోన్మాద బిజెపి మోడీ భజన చేస్తూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఊసే లేకుండా స్వార్థపూరిత రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. జరగనున్న ఎన్నికలలో టిడిపి కూటమి, వైసీపీలకు ప్రజలు బుద్ధి చెప్పి ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌కు, ఎంపీ అభ్యర్థి జెడి శీలంకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్ బాబురావు, పి కొండయ్య, సిపిఎం నాయకులు శామ్యూల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిపాటి బాబురావు, దార్ల శాస్త్రి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



ఐటిసి కార్మికులతో వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్

ఐటిసి కార్మికులను కలిసిన వెంకటేష్

ప్రజాశక్తి-చీరాల

రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను చీరాల ఎమ్మెల్యేగా గెలిపించాలని వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ ఐటిసి కార్మికులను కోరారు. మంగళవారం పట్టణంలోని ఐఎల్‌టిడి కంపెనీలో ఐటీసీ కార్మికులను ఆయన నేరుగా కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామికుల కష్టాన్ని గుర్తించి వారికి అన్ని విధాలుగా అండగా ఉండే వైసీపీ ప్రభుత్వానికి కార్మికులందరూ సంపూర్ణ మద్దతు తెలియజేసి తనను గెలిపించాలని అన్నారు. 13న జరగనున్న ఎన్నికలలో కార్మికులు అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌కు ఓటు వేయాలని ఆయన కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపితోనే మైనారిటీల అభివృద్ధి: షరీఫ్

ప్రజాశక్తి-చీరాల



సమావేశంలో మాట్లాడుతున్న షరీఫ్ (చిత్రంలో) టిడిపి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు కొండయ్య, కృష్ణ ప్రసాద్

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడవాలంటే, మైనార్టీల అభ్యున్నతి జరగాలన్నా తెలుగుదేశం ప్రభుత్వం రావాల్సిన ఆవశ్యకత ఉందని శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ అన్నారు. మంగళవారం పేరాల కోర్టు రోడ్‌లో ఉన్న షాదీఖానాలో ముస్లీముల ఆత్మీయ సదస్సులో ముఖ్య అతిథిగా ఎంఎం షరీఫ్ పాల్గొన్నారు. బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్, చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి మద్దులూరు మాలకొండయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీ హక్కులను తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. అయితే మైనార్టీ హక్కులను వైసీపీ ప్రభుత్వం కాలరాసిందని, కాబట్టి మైనార్టీలు అందరూ తెలుగుదేశానికి మద్దతు ఇచ్చి పార్లమెంట్ అభ్యర్థి కృష్ణ ప్రసాద్‌కు, శాసనసభ అభ్యర్థి కొండయ్యకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మైనార్టీలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరావు, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి ఎస్‌కె యాసిన్, చీరాల పట్టణ అధ్యక్షుడు ఎస్కే మొహిద్దీన్, ఎస్కే కరిముల్లా, సయ్యద్ బాబు, ఎస్‌కె మస్తాన్‌వలి, కౌన్సిలర్ సూరగాని లక్ష్మి, సజ్జా వెంకటేశ్వరరావు, పలువురు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో శ్రీ గౌతమి విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-చీరాల



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల డైరెక్టర్ ఎంవి

స్థానిక శ్రీ గౌతమి డిగ్రీ కాలేజీలో బెంగుళూరుకు చెందిన ఎక్స్‌జెన్ కంపెనీ మంగళవారం ఉద్యోగాల ఎంపిక నిర్వహించింది. ఎంపికలో 15 మంది డిగ్రీ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వర ప్రసాద్ తెలిపారు. ఉద్యోగం కోసం బిఎస్సీ కంప్యూటర్ సైన్సు విభాగం నుంచి 87 మంది విద్యార్థులు ఉద్యోగాల ఎంపికకు హాజరయ్యారు. వీరిలో 15 మందికి ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.2.40 లక్షల వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎం వెంకటేశ్వర్లు (ఎంవి) ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. డిగ్రీ స్థాయి విద్యార్థులకు ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు లభించటం తమ కళాశాలకే సాధ్యమైందని తెలిపారు. ఎంపికలను ఎక్స్‌జెన్ సాఫ్ట్ బెంగళూరు కంపెనీ ప్రతినిధి కిరణ్ కుమార్, కళాశాల ప్లేస్‌మెంట్ విభాగం ప్రతినిధి అచ్యుత్ కుమార్ సమన్వయం చేశారు. కార్యక్రమంలో కళాశాల ఎఓ వి శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గిరిజనులు అభివృద్ధి చెందాలంటే..

చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

ప్రజాశక్తి-పుల్లలచెరువు

గిరిజనులు అభివృద్ధి చెందాలంటే టిడిపి అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిందేనని టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు, టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ మన్నె రవీంద్ర అన్నారు. మంగళవారం పుల్లలచెరువు మండలంలోని మురికిమళ్ల, నరజాముల, యంద్రపల్లి, పెద్దపిఆర్‌సి తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో గిరిజనుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. గిరిజనులు అభివృద్ధి చెందాలంటే తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. రాబోయే టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు అందే సంక్షేమ పథకాల గురించి వివరించారు. తండాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. పలు కుటుంబాల గిరిజనులు టిడిపిలో చేరారు. వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

గెలిపించండి.. అండగా ఉంటా

ఎన్నికల ప్రచారంలో వైసిపి అభ్యర్థి వెంకటేష్ బాబు

ప్రజాశక్తి-వేటపాలెం

ఓటు వేసి తనను ఆదరిస్తే అండగా ఉంటానని వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ అనుమలపేట గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఎన్నికల వాహనం పై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి లభించిన లబ్ధిని వివరించారు వ్యక్తిగతంగా కానీ వ్యవస్థల పట్ల గాని వివక్ష లేకుండా అందరినీ హక్కున్న చేర్చుకునే విధంగా గత నాలుగు నెలలు పాలన కొనసాగించాలని ఆయన చెప్పారు. చీరాల ప్రాంతం ప్రశాంత వాతావరణంలో ఉండే విధంగా కృషి చేస్తామన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ తనకు ఓటు వేసి ఎంపీ ఓటు నందిగం సురేష్‌కు వేసి తమను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, సర్పంచ్ కందేటి రమణ, మహిళా అధ్యక్షురాలు మద్దులూరి సీతామహాలక్ష్మి, కంచి సాంబిరెడ్డి, పిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, అందే కష్ణ, బుద్ధి రవి, మిరియాల రాఘవయ్య, కర్పూరపు రమాదేవి, నర్మదా ప్రశాంతి, కట్ట జార్జ్ శామ్యూల్, జమ్మి ప్రసాద్‌రెడ్డి, బొల్లాపల్లి బెంజిమెన్, జీడిగు మస్తాన్, ప్రత్తి వెంకట సుబ్బారావు, చుండూరు వెంకటరమణ, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, షేక్ నజ్మా, కప్పల వీణ, మధుర రవి, గుత్తి బాలసుబ్రమణ్యం, పింజల సుబ్రహ్మణ్యం, పింజల బాల శంకర్రావు, బొడ్డు కోటా సుబ్బారావు, బడుగు రత్న కిషోర్, నల్లమల దావీదు, బండికళ్ళ నరేష్, చిట్టిబాబు, గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో వైసిపి అభ్యర్థి వెంకటేష్ బాబు

టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో బేస్తవారిపేట మండలం జేసీ అగ్రహారం గ్రామ టీడీపీ నాయకులు పందనబోయిన గంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలోని 10 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా వారికి టీడీపీ కండువాలు కప్పి ముత్తుముల అశోక్‌రెడ్డి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో పంచాయతీలో అశోక్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీలో చేరిన దొడ్డి చెన్నారెడ్డి, షేక్ మదార్‌వలి తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌రెడ్డిని గెలిపించండి

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలం ముక్తాపురం పంచాయతీలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి తరపున కొమరోలు మాజీ ఎంపీపీ ముత్తుముల సంజీవ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ గిద్దలూరు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసులురెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో తెలుగుదేశం హయాంలో అశోక్‌రెడ్డి కృషితో గ్రామాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందని, నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే ఎన్డీయే కూటమికి మద్దతుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, గోడి ఓబుల్‌రెడ్డి, ముత్తుముల సంజీవరెడ్డి, ముక్తాపురం వార్డు మెంబర్ సుభాని, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీ అభ్యర్థి లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి జయరాజ్

బిఎస్‌పి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి

ఎంపీ అభ్యర్థి లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-రాచర్ల

భారతదేశంలో బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తేనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి ధరణికోట లక్ష్మీ నారాయణ ప్రజలను అభ్యర్థించారు. బహుజన్ సమాజ్ పార్టీ ఎంపి అభ్యర్థి ధరణికోట లక్ష్మీ నారాయణ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఇసుకల జయరాజు మంగళవారం రాచర్ల మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పీ ఎంపి అభ్యర్థి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఏ అగ్రకుల పార్టీ గెలిచినా పేదల బతుకుల్లో ఎలాంటి మార్పూ ఉండదని అన్నారు. శ్రామిక, కార్మిక హక్కులను కాలరాస్తూ మతం పేరుతో మోసం చేస్తున్న మోడీ విధానాలను సమర్థించి అమలు పరచటానికి ఈ రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలు అధికారం కోసం అర్రులు చాస్తున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాబోయే మే 13న జరిగే సార్వత్రి ఎన్నికల్లో బిఎస్‌పి ఎంపి అభ్యర్థి ధరణికోట లక్ష్మీనారాయణ అనే తనకు, గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇసుకల జయరాజ్‌కు ఏనుగు గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఇసుకల జయరాజ్, జిల్లా ఇన్‌ఛార్జి ఎం మరియదాస్, గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పెరికె మహేష్, ఇసుకల ప్రతాప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో ప్రజలకు నష్టం

చేనేతల సమావేశంలో బాపట్ల ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్

ప్రజాశక్తి-వేటపాలెం

ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందని బాపట్ల పార్లమెంటు అభ్యర్థి తెన్నేటి కష్ణ ప్రసాద్ విమర్శించారు. మంగళవారం మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ ఆనుమల్లిపేట స్థానిక టిడిపి నాయకుడు సజ్జా వెంకటేశ్వరరావు ఇంటి వద్ద చేనేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం రాయవరం గ్రామంలో పాల సుబ్బారావు కుటుంబం ఈ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం జగన్ సొంత ఇలాకాలోనే పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ఇంకా ఎంత దారుణంగా ఉంటుందో అని అన్నారు. రాష్ట్రంలో ఇలాంటి బీసీలకు ఎలాంటి అన్యాయం జరగకుండా ఉండాలంటే కచ్చితంగా పార్లమెంటు, అసెంబ్లీ ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. చేనేతలకు మధ్యవర్తులు లేకుండా ఇంటర్నేషనల్ మార్కెటింగ్ స్కిల్స్‌ను తీసుకు వచ్చేందుకు కషి చేస్తానన్నారు. అదేవిధంగా టెక్స్‌టైల్ నిర్మాణానికి పాటుపడతానన్నారు. ముందుగా ఆయన చేనేతల మగ్గాలను పరిశీలించి కార్మికులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ సజ్జ హేమలత, నియోజకవర్గ పరిశీలకులు ఉమామహేశ్వరరావు, టిడిపి మహిళా అధ్యక్షురాలు శివనాగుమల్లేశ్వరి, నాసిక వీరభద్రయ్య, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఓటుహక్కు సద్వినియోగం చేసుకుని రాజ్యాంగాన్ని కాపాడాలి అంటూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు స్వీప్ నోడల్ టీం ఆధ్వర్యంలో మంగళవారం యర్రగొండపాలెం పట్టణంలో యువ ఓటరు సంకల్పం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ ఎన్నికల ఇన్‌ఛార్జి అధికారి సోమ్లా నాయక్ మాట్లాడుతూ దేశంలో 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికీ భారత రాజ్యాంగం ఓటు హక్కును కల్పించిందని, అర్హులైన వారందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటరూ పాటుపడాలని, ఓటు అనే వజ్రాయుధాన్ని సరైన నాయకుడిని ఎన్నుకునేందుకు వినియోగించాలని సూచించారు. యువత గ్రామంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించి ప్రతిఒక్కరూ ఓటు వేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వినియోగం రాజ్యాంగం కల్పించిన గొప్ప హక్కుగా భావించాలన్నారు.



వృద్ధాశ్రమంలో సాయమందిస్తున్న వెంకటేశ్వర్లు దంపతులు

వృద్ధాశ్రమానికి సాయం

ప్రజాశక్తి-కొమరోలు

ప్రకాశం జిల్లా కొమరోలు మండలం దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కొమరోలు మండలం అల్లీనగరం గ్రామానికి చెందిన కె వెంకటేశ్వర్లు(ఆర్మీ) సతీమణి శ్రీవాణిల పెళ్లిరోజు సందర్భంగా రాచర్ల రోడ్‌లో ఉన్న ఏకలవ్య మానసిక పాఠశాలకు 50 కిలోల బియ్యం, పిఆర్ కాలనీ, సంజీవని వృద్ధాశ్రమంలో మంగళవారం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, శ్రీవాణి దంపతులు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు పిల్లాపాపలతో, సుఖసంతోషాలతో ఉండాలని దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు ఆకాంక్షించారు.

నాయిబ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి

వైసీపీ అభ్యర్థి దద్దాల

ప్రజాశక్తి-కనిగిరి

నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తానని వైసిపి కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ తెలిపారు. కనిగిరి పట్టణంలో నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం మంగళవారం జరిగింది. సమావేశంలో వైసిపి అభ్యర్థి దద్దాల నారాయణ, టీటీడీ బోర్డు మెంబర్ యానాదయ్య మాట్లాడుతూ నాయిబ్రాహ్మణుల అభ్యున్నతికి వైసిపి ప్రభుత్వం ఎంతగానో కషి చేస్తోందన్నారు. వైసీపీ విజయానికి నాయీ బ్రాహ్మణులు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజేఆర్.



నాయీ బ్రాహ్మణులతో దద్దాల నారాయణ

సుధాకర్‌బాబు, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పతకమూరి సాయికిరణ్, కనిగిరి పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘ గౌరవ సలహాదారులు చెరుకూరి బాలరంగయ్య, నాయీ బ్రాహ్మణ యువజన నాయకులు గోలి వెంకటకష్ణ, మొద్దూరి కొండారెడ్డి, పెంటాల నరసింహులు, పట్టణ యువజన నాయకులు భీమవరపు వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా యువజన ఉపాధ్యక్షులు కొచ్చర్ల జై కష్ణ పాల్గొన్నారు.

వెంకటేష్‌బాబును ఆదరించండి: బలరాం

ప్రజాశక్తి-వేటపాలెం

వైసిపి చీరాల అభ్యర్థిగా పోటీలో నిలబడిన తన కుమారుడు కరణం వెంకటేష్‌బాబుని గెలిపించాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కోరారు మంగళవారం ఆయన మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ, బుసంవారి వీధిలో గ్రామ పెద్దలు బుసం వెంకట సుబ్బారావు నివాసంలో కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన అనుభవాన్ని జోడించి చీరాల నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తానన్నారు.



సుబ్బారావు నివాసంలో కరణం బలరాం

టిడిపి నుండి వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు మండలం కొత్తకోట పంచాయతీలోనీ రజకులు టిడిపి వీడి వైసిపిలో చేరారు. దొడ్డి వెంకటేశ్వర్లు వారితో పాటు వారి అనుచరులు దాదాపు 20 కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చుకున్నాయి. వారందరికీ వైసిపి అభ్యర్థి కుందురు



వైసిపిలోకి ఆహ్వానిస్తున్న కుందురు

నాగార్జునరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి.. ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgment dated 1st May, 2024, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **BALINENI SRINIVASA REDDY**
Lawyerpeta, Ongole

Name of the Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESSPARTY**
(Independent candidates should write "Independent" here)

Name of the Election : **General Election-2024, Andhra Pradesh Legislative Assembly**

Name of the Constituency : **108, Ongole**

I, BALINENI SRINIVASA REDDY, (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case.No.& dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	Nil	FIR No.96/2024 1 Town Police Station, Ongole.	Charge Sheet not filed	143, 147,353,427,506,188 R/W, 149 IPC 3 PDPPA, 1996 The Alleged offence took place on 10.04.2024 at Government General Hospital, Ongole at allegation is that the accused formed into unlawful assembly abstracted the public servent in discharge of official duty intimated them by disobeying the order promulgamated by public servant and caused mischief to the public property.
2.	II Addl Judicial Magistrate Ist Class	Crime No.37/2019, II Town Police Station, Ongole.	Charge Sheet is filed before II Addl. Judicial Magistrate 1st Class has not been taken.	143, 147, 148, 188, 341 & 332 of IPC R/W 149 of IPC Alleged offences are member in unlawful assembly committed Rioting armed with weapons in disobedience of order of public servant, wrongfully restrained the persons and voluntarily causing hurt.

(B) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of the Court & date(s) of order (s)	Description of offences (s) & punishment imposed	Maximum Punishment imposed
1.	STC No.2832/2018 Spl. JFCM, for Railways, Nellore.	The Allegation is that on 11-04-2018 YSRC PARTY leaders conducted Rail Roko at Ongole Railway Station. 145(b), 146, 147 & 174(a) of Railways Act	Sentenced to pay fine of Rs.4.500/- for the offence U/Sec. 145(b), 146, 147 & 174(a) Railways Act. The fine amount of Rs.4,500/- was paid on 07-01-2019 ie., on the date of order of the above Court

Sd./- **BALINENI SRINIVASA REDDY**
MLA CONTESTING CANDIDATE, ONGOLE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY-2024 (GENERAL)

FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **AUDIMULAPU SURESH**

Name of the Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESSPARTY**

Name of the Election : **LEGISLATIVE ASSEMBLY GENERAL ELECTION-2024**

Name of the Constituency :**110-KONDAPI (SC) ASSEMBLY CONSTITUENCY**

I, AUDIMULAPU SURESH,a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	FIR.No.and dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	NOT APPLICABLE	RC MA1 2017A 0021 DATED 22.09.2017 SPE: CBI: ACB, CHENNAI	PENDING INVESTIGATION	SEC 109, IPC SEC 13(2) R/W 13 (1)(E), PCA, 1998 & SUSPECTED OF POSSESSING ASSETS & PECUNIARY RESOURCES DISPROPORTIONATE TO KNOWN SOURCE OF INCOME AND ABETMENT OF THE SAME

(2) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of the Court	Description of offences (s) & punishment imposed	Maximum Punishment imposed
1.	SPL JUDICIAL MAGISTRATE OF I CLASS	RAIL ROKO CASE UNDER SECTION 145 (B), 146, 147 & 174(A) OF RAILWAYS ACT & FINE OF RS 4,500/- ON 07.01.2019	FINE OF RS 4,500/ (CLOSED)

SD/- AUDIMULAPU SURESH
110-KONDAPI (SC) ASSEMBLY CONSTITUENCY, ANDHRAPRADESH

రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

వేగేశన నరేంద్రవర్మ

ప్రజాశక్తి-కర్లపాలెం

ఒక టిడిపితోనే ఆంధ్ర రాష్ట్రం అభివద్ధి చెందుతాయని కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. కర్లపాలెం మండలం ఎంవీ రాజుపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతంలో అయితే సమస్యలను గుర్తించానో ఎమ్మెల్యేగా తిరిగొచ్చి ఆ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానన్నారు,. వద్ధులకు నాలుగు వేల రూపాయల పింఛన్‌తో పాటు దివ్యాంగులకు నెలకు ఆరు వేల పింఛన్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఏటా ఇరవై వేల పెట్టుబడి సాయంతో పాటు నిరుద్యోగ యువత కోసం ఇరవై లక్షల ఉద్యోగాల కల్పన, లేని పక్షంలో మూడువేల రూపాయలు నిరుద్యోగ భతి కల్పించేందుకు తెలుగు దేశం పార్టీ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రజల జీవితాల్లో సమూలమైన మార్పులు తెచ్చేందుకే జనసేన,



ప్రచారంలో వేగేశన నరేంద్రవర్మ

బీజేపీ, టీడీపీ కూటమిగా ఏర్పడ్డాయన్నారు. చంద్రబాబు నాయుడు సారథ్యంలో స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధించడం నూటికి నూరుశాతం పక్కా అని, అలాగే వేగేశన నరేంద్ర వర్మరాజు అనే తాను, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా, తెన్నేటి కష్ణ ప్రసాద్ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీగా గెలిచి ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపి, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం..

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి

వేమూరు అభ్యర్థి సుబ్బారావు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

రాష్ట్రంలో అభివృద్ధిని నెలకొల్పేందుకు కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వేమూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూరగా సుబ్బారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భట్టిప్రోలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. భట్టిప్రోలు అనంతరం అమర్తలూరు మండలంలో ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీని ప్రకటించిందని అలాగే రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట నిర్మాణం, ప్రభుత్వ కంపెనీల పరిరక్షణ, నిరుద్యోగ సమస్య పరిష్కారం వంటి అనేక అంశాలను ముందుకు తీసుకువెళ్లటానికి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. వేమూరు నియోజకవర్గ



ప్రచారంలో సుబ్బారావు

అభ్యర్థిగా బురగా సుబ్బారావు అను తనకు, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా జెడి శీలానికి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ వేమురు నియోజకవర్గ కన్వీనర్ తాడికొండ వెంకటేశ్వరరావు, భట్టిప్రోలు మండల పార్టీ అధ్యక్షులు నిజాంపట్నం ఏడుకొండలు, గౌస్ బేగ్, సిపిఎం నాయకులు ఎం సత్యనారాయణ, జి నాగరాజు, దీపాల సత్యనారాయణ, వేములపల్లి వెంకటరామయ్య, బొనిగల సుబ్బారావు, సిపిఐ నాయకులు జి. బాలాజీ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి-నగరం

తెలుగుదేశం పార్టీ అధికారంలోనే గ్రామీణ ప్రాంతాలలో అభివద్ధి జరిగిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని ఏలేటివారిపాలెం, నగరం, గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ప్రతి గ్రామంలో గజమాలలతో అనగానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు పెద్ద ఎత్తున హారతులిచ్చి ఆశీర్వదించారు. మా పల్లెలు మెచ్చిన నాయకుడు అనగాని అంటూ ప్రజలు బ్రహ్మరథం పట్టారు గ్రామాలలో ప్రవేశించిన అనగాని ప్రజల ఆశీస్సుల నడుమ, గ్రామ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనగాని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిదన్నాని ఆరోపించారు. . మే13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పాలనను తుద ముగించేందుకు ఓటు అనే ఆయుధంతో



మాట్లాడుతున్న అనగాని సత్యప్రసాద్

ప్రజలు జగన్మోహన్ రెడ్డి పై వేటు వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిగా ఏర్పడ్డాయని. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మహిళలు యువకులు రైతులు నిరుద్యోగులకు ఎంతో ఉపయుక్తమన్నారు. ఈ మేరకు సూపర్ సిక్స్ పథకాలను వివరించి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు చింతల సుబ్బారావు, మాజీ జెడ్పిటిసి మేక వెంకట శివరామకష్ణ , జనసేన మండల కన్వీనర్ ఉదయ్‌కృష్ణ, ఆళ్ల పూర్ణచంద్ర, ఆళ్ల చౌదరి పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో

మత్స్యకారుల బతుకు గంగపాలు

- ఉప్పు రైతుల సమస్యలని పరిష్కరిస్తా ..
- చినగంజాంలో ఎమ్మెల్యే ఏలూరి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-చినగంజాం

మత్స్యకారులకు, పల్లెకారులకు మాయమాటలు చెప్పి వారిచే ఓట్లు వేయించుకొని వారి అభివృద్ధిని జగన్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని టిడిపి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండి పడ్డారు. వైసిపి పాలనలో మత్స్యకారుల బతుకుల గంగపాలు చేశారని చెప్పారు. చిన్న గంజాం మండలం, కొత్తపాలెం పంచాయతీ రామచంద్ర నగర్, పెద్దపల్లిపాలెం, పల్లిపాలెం, బాపయ్య నగర్, కష్ణానగర్, సంగం, జీడిచెట్ల పాలెం, మోటుపల్లి, రుద్రమాంబపురం, అడివీధిపాలెం, కడవకుదురు గ్రామాలలో మంగళవారం నాడు విస్తతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఏలూరి జనసేన రాష్ట్ర



మత్స్యకారులతో మాట్లాడుతున్న ఏలూరి

ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్‌తో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మత్స్యకారులకు సబ్సిడీపై డీజిల్, మరబోట్లు, వలలు ఇచ్చి వారిని ఆర్థికంగా అభివద్ధి చేశామన్నారు. కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇప్పించి వారికి ఆర్థిక భరోసా కల్పించామన్నారు. ఈ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా పెట్రోల్, డీజిల్ రేట్లు విపరీతంగా పెంచి మత్స్యకారుల పొట్ట కొట్టారన్నారు. చిన్నగంజాం మండలం ప్రాంత పరిధిలో 20 వేల మంది ఉప్పు రైతులు ఉన్నారన్నారు. ఈ ప్రాంతం నుంచి దేశంలో చాలా ప్రదేశాలకి ఉప్పు ఎగుమతి అవుతుందని, గత ప్రభుత్వం ఉప్పు రైతులకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకుందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఉప్పు రైతులకు మద్దతు ధర కల్పించకుండా వారి బతుకు ఉప్పునీటి పాలు చేశారన్నారు. ఈ సందర్భంగా ఉప్పు కోటారులను పరిశీలించి ఉప్పు రైతుల సమస్యల గురించి ఆరా తీశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం మత్స్యకారులకి 50 సంవత్సరాలకే పెన్షన్ అందించిందని, కానీ ఈ వైసీపీ ప్రభుత్వం అవేమీ చేయకుండా వారి బతుకులు గంగపాలు చేసేసిందన్నారు. కూటమి అభ్యర్థిగా తనను, లోక్ సభ అభ్యర్థి కష్ణ ప్రసాద్‌ని తమ ఓట్లతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఏలూరికి అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. మహిళలు గుమ్మడికాయలతో దిష్టితీస్తూ సొంబన్నను ఆశీర్వదించారు. అడుగడుగునా పూల వర్షం కురిపించారు.



కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై

నిరంతర నిఘా: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిరంతర నిఘా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. జిల్లా లోని బాపట్ల, రేపల్లె నియోజకవర్గాలలోని పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి మంగళవారం పరిశీలించారు. రేపల్లె, పేటేరు తదితర ప్రాంతాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ రోజు వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫీ ఉండాలన్నారు. తొలుత బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు. అనంతరం రేపల్లె ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ ను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్ ఉన్నారు.



స్వీప్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలో మోటార్ బైక్ ర్యాలీ సాగింది. కలెక్టర్ దినేష్ కుమార్ బుల్లెట్ బైక్‌పై ర్యాలీ ముందు భాగంలో సారథ్యం వహించారు.

- ప్రజాశక్తి, ఒంగోలు కలెక్టరేట్

అమర్తలూరులో 'నయవంచన' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-వేమూరు

అమర్తలూరు మండల కేంద్రంలో నయవంచన పుస్తకాన్ని మంగళవారం సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల నేడు బడుగు, బలహీనవర్గాలు, కార్మిక వర్గాలు అన్ని విధాలా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదివి దేశంలో జరుగుతున్న విధానాలను తెలుసుకోవాలని కోరారు. బిజెపి పెంచి పోషిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా కలిసిన పార్టీలు ఇండియా వేదికగా ఏర్పడ్డాయన్నారు. బిజెపిని సాగనంపి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఇండియా వేదిక అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, బోనిగల సుబ్బారావు, మురుగుడు సత్యనారాయణ జి నాగరాజు, దీపాల సత్యనారాయణ, సిపిఐ నాయకులు జి బాలాజీ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



నయవంచన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గంగయ్య



పీపుల్స్ మేనిఫెస్టోను విడుదల చేస్తున్న నాయకులు

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు..

రాజకీయ పార్టీలు కట్టుబడి ఉండాలి

పీపుల్స్ మేనిఫెస్టో విడుదల

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 (ఏ.హెచ్) ప్రకారం సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు రాజకీయ పార్టీలు కట్టుబడి ఉండాలని, ఎన్నికల్లో నిలబడిన రాజకీయ పార్టీలు అందుకు తగిన ప్రణాళిక ప్రకటించాలని జనవిజ్ఞానవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్.జయప్రకాష్ అన్నారు. మంగళవారం ఒంగోలులోని ఎల్‌బిజి భవన్‌లో జనవిజ్ఞానవేదిక పీపుల్స్ మేనిఫెస్టో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జెవివి నగర అధ్యక్షులు యస్.వి.రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత జెవివి పీపుల్స్ మేనిఫెస్టో ఆవిష్కరించారు. అనంతరం పీపుల్స్ మేనిఫెస్టోపై జయప్రకాష్ మాట్లాడుతూ ఈ సాధారణ ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలను దేశం కోసం, భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం, ప్రజల పక్షాన పీపుల్స్ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను అమలు చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో జెవివి జిల్లా ఉపాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు, నగర ప్రధాన కార్యదర్శి ఎన్‌టి.వెంకటేష్, నగర అధ్యక్షులు యస్.వి.రంగారెడ్డి, జెవివి నాయకులు యన్.నాగేశ్వరరావు, జి.హరిబాబు, టివిఆర్ సుబ్బారావు, ఎస్‌వి శ్రీనివాసరావు, డి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.